ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతి వారం తప్పక చదువుచున్నారా?

# ఆంధ్రపత్రిక

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ గురువారం 21—5—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 50 6 పుటలు 12 పైసలు

# గాంధీజీ శాశ్వతస్మృతిచిహ్నంగా బిర్లాభవన్ ప్రభుత్వానికి దానం

## ఇందుకుప్రతిగా బిర్లాలకుస్థలంమంజూరు

న్యూఢిల్లీ, మే 20 : మహాత్మాగాంధీ స్మృతిని శాశ్వతం జేసేందుకు న్యూఢిల్లీలోని "బిర్లాభవనా"న్ని ప్రభుత్వానికి దానంగా ఇవ్వడానికి బిర్లాలు అంగీకరించారు ఇందుకు ప్రత్యామ్నాయంగా బిర్లాలకు ప్రభుత్వం న్యూఢిల్లీలో కొంత స్థలం ఇస్తుంది.

ఇవాళ లోక్‌సభలో కేంద్ర ఆరోగ్య, గృహ నిర్మాణ శాఖల మంత్రి శ్రీ కె. కె. షా ఈ విషయాన్ని వెల్లడించారు.

శ్రీయుతులు కె. ఎల్. గుప్తా, ఆర్. బారువాలు అడిగిన ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు మంత్రి శ్రీ షా సమాధానం చెబుతూ, బిర్లా భవనం దానంగా ఇవ్వడానికి సంబంధించిన షరతులు కూడా తెలియజేశారు. అయితే ఈ షరతులను ఇంకా ఆమోదించి ధృవపరచవలసి ఉన్నదన్నారు.

ఈ షరతుల ప్రకారము బిర్లా భవనాన్ని మహాత్మాగాంధీ స్మృతికి శాశ్వత చిహ్నంగా బిర్లాలు ప్రభుత్వానికి దానంగా ఇస్తారు.

ప్రధాన భవనం పేరు 'బిర్లా భవన్' అనే ఉంటుంది. అయితే గాంధీజీ అక్కడ వీర మరణం పొందినట్లు సూచించే విధంగా మొత్తం ఈ ఆస్తికి తగిన పేరు పెట్టబడుతుంది.

జుగల్‌కిషోర్ బిర్లా (బిర్లాల పినతండ్రి) నివసించి, అక్కడే కాలధర్మం చెందిన గది జోలికి పోవటం జరుగదు. ఆ గదిని ఆయన స్మారకార్థం కేటాయించి ఉంచుతారు.

వేరే స్వంత భవనం నిర్మించుకునేందుకు బిర్లాలకు ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వబడుతుంది. ఈ స్థలం కేటాయించిన మూడేళ్ల లోగా భవన నిర్మాణం పూర్తి అయిపోగానే భవనంలోకి బిర్లాలు మారుతారు.

ఈ గాంధి స్మారక భవనం నిర్వహించడానికి ఏదైనా పాలకవర్గం ఏర్పాటైనట్లయితే అందులో బిర్లాల కుటుంబానికి ప్రాతినిధ్యం ఇవ్వబడుతుంది.

### గంద్రగోళం

మహాత్మాగాంధి స్మృతికి శాశ్వత చిహ్నంగా బిర్లా భవనాన్ని ప్రభుత్వానికి బిర్లాలు దానంగా ఇస్తున్నారని, ఇందుకు ప్రత్యామ్నాయంగా బిర్లాలకు ప్రభుత్వం స్థలం ఇస్తుందని గృహ నిర్మాణశాఖమంత్రి శ్రీ కె.కె. షా లోక్‌సభలో చెప్పగానే సభలో పెద్ద గంద్రగోళం బయలుదేరింది. బిర్లా భవనానికి పరిహారం ఏమి చెల్లించడం లేదని, దానంగా ఇవ్వడానికి బిర్లాలు అంగీకరించారని, ప్రత్యామ్నాయంగా స్థలం మాత్రమే ఇస్తున్నామని మంత్రి శ్రీ షా ఎంత చెప్పినా లాభం లేకపోయింది.

పైపెచ్చు అసలే ఆగ్రహం చెందివున్న వామపక్ష సభ్యులు బిర్లాలతో ఈ ఒప్పందం షరతులకు వెంటనే మార్పిచేయాలని పట్టుబట్టారు. పి.ఎస్.పి. వర్గం నాయకుడు శ్రీ ఎస్.ఎన్. ద్వివేది బిర్లాలు చేసింది దానం కాదు వట్టి వైనాం అన్నారు. మరో సభ్యుడు ఔరంగజేబ్ రోడ్డులో బిర్లాలకు ఇవ్వబడిన ప్రత్యామ్నాయ స్థలం ఖరీదు 20 లక్షలు ఉంటుందని అన్నారు.

30 నిముషాల సేపు ఈ గంద్రగోళం జరిగిన తరువాత మంత్రి శ్రీ కె.కె. షా బిర్లాలకు ప్రత్యామ్నాయ స్థలం ఇస్తున్నందుకు ప్రతిఫలం ఏమీ పుచ్చుకొనడం లేదు కాని 30 ఏళ్ల కపులు క్రింద మామూలు అద్దె మామూలుగా వసూలు చేయబడుతుందని శ్రీ షా చెప్పిన తరువాత ఉద్రేకాలు కొంత తగ్గాయి.

అంతకుముందు మంత్రి ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానమివ్వడానికి లేచి నించున్నప్పుడల్లా అనేకమంది సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేయసాగారు. సభాపతి శ్రీ ధిల్లాన్ సభా గౌరవాన్ని ప్రతిష్టపు కాపాడండని సభ్యులకు పదేపదే విజ్ఞప్తి చేశారు.

సభ్యులు సిగ్గు సిగ్గు అని కేకలు వేస్తూ మంత్రి రాజీనామా ఇవ్వాలని కోరారు. పరికొందరు బిర్లాలతో ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు.

డి.ఎం.కె. సభ్యుడు శ్రీ కందప్పన్ బిర్లాలకు ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వడం చాలా అన్యాయం ఉన్నదన్నారు. ప్రొఫెసర్ ముఖర్జీ (సి.పి.ఐ.) అధిక సంఖ్యాక సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాల దృష్ట్యా ఒప్పందాన్ని సవరించాలని సూచించారు.

ఒప్పందాన్ని సవరించాలని సూచించిన మంత్రి శ్రీ షా తిరస్కరిస్తూ, ఇంతకన్నా మంచి షరతులు సాధ్యంకాదన్న సంగతి సభ్యులు గ్రహించాలన్నారు.

రాజ్యాంగం ప్రకారము ప్రభుత్వం తీసుకొనే ఆస్తికి పరిహారం చెల్లించాల్సి ఉంటుందని అధికార కాంగ్రెసు సభ్యుడు రాజేంద్ర బారువా అన్న మాటలో శ్రీ షా ఏకీభవించారు.

ఈ బిర్లా భవనం విషయంలో పరిహారం ఏమీ చెల్లించడం లేదు. ఆ భవనం ఉన్న స్థలానికి ప్రత్యామ్నాయంగా స్థలం యివ్వబడుతుంది అని షా అన్నారు.

బిర్లా భవనాన్ని ఆస్తి పరులు ఇంకా అంచనా కట్టలేదు శ్రీ షా చెప్పారు. సోషలిస్టు అధ్యక్షులు హరి విష్ణు కామత్ ప్రత్యామ్నాయం స్థలం బిర్లాలకు ప్రకటించడం జరిగినట్టు కనిపించడం లేదని అంటే ఇంకా కాలేదని కూడా ఆయన తెలిపారు.

శ్రీ కె. కె. బిర్లాతో ఈ ఒప్పందం

మిగత 4 - పేజీలో

## మే 23 నుండి విద్యుత్ ఉద్యోగుల సమ్మె

### సంఘ అధ్యక్షుని ప్రకటన

విజయవాడ, మే 20 : ఈ నెల 23 నుండి విద్యుత్ ఉద్యోగ సంఘం అధ్యర్యాన పనివారలు సమ్మె చేస్తారని రాష్ట్ర సంఘ కార్యవర్గం నిర్ణయించినట్లు విజయవాడ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్.ఎస్. కామేశ్వరరావు ప్రకటిస్తున్నారు.

రాజీ పరిష్కారం ప్రయత్నం అంతా విఫలమైనవ ప్రతిగానే సమ్మె అనివార్యమైందని ఆయన పేర్కొన్నారు.

విద్యుత్‌టారిఫ్‌రేట్లు పెంపుదలను గురించి బోర్డు అధికారులు చేసిన ప్రకటనను గురించి శ్రీ కామేశ్వరరావు ఆన ప్రకటనలో ప్రస్తావిస్తూ వారు చెప్పిన కారణాలు సహేతుకమైనవి కాదన్నారు. లైసెన్సులో సప్లయిలు ట్రాన్స్‌మిషన్ చార్జీలు, విద్యుత్ చౌర్యం ఇతరత్రా ఖర్చుల విషయంలో, విద్యుత్ బోర్డు ఏ విధమైన పొదుపు పద్ధతులను అనుసరించడం లేదన్నారు.

అదీకాక, మామూలువాడకందార్ల రేట్లు పెంచుతూ, ధనికులకూ మాత్రం ఉత్పత్తి వ్యయం కంటే తక్కువ రేటుకు విద్యుత్ సప్లయికి ఒప్పందాలు చేసుకుంటున్నదని ఆరోపించారు. సిబ్బందిపని భారాన్ని పెంచుతూ ఉద్యోగుల తగ్గింపు విధానాన్ని అనుసరిస్తున్నదని, అయితే పై అధికారులను రిక్రూట్ చేస్తూ కింది సిబ్బందిలో నిరుద్యోగం పెంచుతున్నదని కూడా విమర్శించారు.

## శాంతిప్రయోజనాలకే అణుశక్తివినియోగం

### ప్రభుత్వ విధానంలో మార్పులేదని లోక్‌సభలో దినేష్ సింగ్ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, మే 20 :

**అణుశక్తిని శాంతి ప్రయోజనాలకేగాని అణ్వాయుధాల తయారీకి వినియోగించేది లేదని భారతప్రభుత్వ అణుశక్తి విధానంపై నేడు లోక్‌సభలో విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ దినేష్‌సింగ్ పునరుద్ఘాటించారు.**

అణ్వాయుధాల తయారీకి సంబంధించి సమగ్ర పరిశీలన జరుపనిదే అణుశక్తి విధానంలో ఏలాంటి మార్పు ఉండదని ప్రభుత్వం స్పష్టం చేయగలదాఅని శ్రీమతి సుశీలా రోహిలాగి అడిగిన ప్రశ్నకు శ్రీ దినేష్‌సింగ్ జవాబిస్తూ పై విధంగా చెప్పారు.

అంతకుముందు పలువురు సభ్యులు ప్రభుత్వ ప్రస్తుత విధానం మారాలని అణ్వాయుధ తయారీ కార్యక్రమాన్ని ప్రారంభించాలనీ కోరారు.

భారతదేశంపై—ముఖ్యంగా చైనా అణ్వాయుధశక్తి ధృష్ట్యా అణ్వస్త్రదాడి జరిగితే అమెరికా రష్యా వంటి దేశాలు ఏమి చర్య తీసుకుంటాయో ప్రభుత్వం తెలిసికొందా అని శ్రీ సమర్‌గుహ ప్రశ్నించారు.

శ్రీ దినేష్‌సింగ్ జవాబిస్తూ అలాంటి సందర్భాలలో ఇతర దేశాలు సాధారణంగా తమ విధానానుబట్టి వాటిపాలి ఆసక్తిబట్టి వ్యవహరిస్తాయనీ, కాని అణ్వస్త్రదాడి జరిగితే తాము పట్టేపట్టునట్లు ధీటుగానే చర్య తీసుకోగలమని కొన్ని దేశాలు చెప్పాయన్నారు. అయితే వారు ఏలాంటి చర్య తీసుకుపోతే తాము చెప్పలేమన్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ ఒప్పందంపై సంతకం చేయడానికి భారతదేశం నిరాకరించినందుకు అమెరికా, రష్యాలు, ఆందోళన చెందాయాఅని శ్రీ హార్దయాల్ అడిగినప్రశ్నకు శ్రీ దినేష్‌సింగ్ సమాధానమిస్తూ ఇతర దేశాలు ఆందోళన చెందగలవన్న ప్రతిపదికపై భారత ప్రభుత్వ నిర్ణయాలు, అభిప్రాయాలు ఆధారపడి వుండవని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్వతంత్ర విధానాన్ని అవలంభిస్తూనే, అన్ని దేశాలతోనూ స్నేహ సంబంధాలలో ఉన్నదనికూడా ఆయన చెప్పారు.

శ్రీ జి. విశ్వనాథన్ ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ ఒప్పందంపై కొన్ని దేశాలు సంతకాలు చేసినా ఆ ఒప్పందాన్ని ఆ దేశాలు ధృవీకరించలేదని చెప్పారు. అయితే ఆ దేశాలు యీ ఒప్పందాన్ని ధృవీకరించని కారణాలుగాని, ఎప్పుడు ధృవీకరించేదిగాని ప్రభుత్వానికి తెలియదన్నారు.

మరో ప్రశ్నకు శ్రీ దినేష్‌సింగ్ సమాధానం చెబుతూ, అణ్వస్త్రాలున్న దేశాలకు లేని దేశాలు నిర్దిష్ట హామీలుకావాలని అభ్యంతరంపై యీ ఒప్పందంపై భారతదేశం సంతకం చేయకపోయినట్టికి ఒప్పందానికి వ్యతిరేకంగా పనిచేసి, దీనిపై సాధ్య దేశాలు సంతకం చేయకుండా ఉద్యమం నడపదలచుకొలేదని, ఏ దేశానికాదేశమే నిర్ణయం తీసుకోవలసి ఉన్నదనీ తెలిపారు.

## రాజ్యసభ

### వివిధ సంఘాలు

న్యూఢిల్లీ, మే 20 : రాజ్యసభకు చెందిన వివిధ సంఘాల సభ్యుల పేర్లను రాజ్యసభ అధ్యక్షులు నేడు ప్రకటించారు.

సభాకార్యక్రమాల సలహా సంఘం : రాజ్యసభ అధ్యక్షులు అధ్యక్షులుగా ఉంటారు. శ్రీ బి. డి. భోబర్‌గాడి, శ్రీ ఎల్. కె. ఆడ్వాని, శ్రీ గోల్డ్ బార్బరా, శ్రీ ఆర్. ఎస్. దుగర్, శ్రీ వోం మెహతా, శ్రీ బాలచంద్రమీనన్, శ్రీ రామనివాస్ మీర్ధా, శ్రీ శోకనాథ మిశ్రా, శ్రీ ఆర్. పి. సిన్హా.

ఉపాధ్యక్షులు శ్రీ బి. డి. భోబర్‌గాడి అధ్యక్షత గల పాక్కుల సంఘం : శ్రీ పీతాంబరదాసు, శ్రీ భూపేష్‌గుప్తా, శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి, శ్రీ అక్బర్‌అలీఖాన్, శ్రీ వోం మెహతా, శ్రీ దయాభాయ్ పటేల్, శ్రీ ఎం. సి. సెతల్వాడ్, శ్రీ కె. కె. షా, శ్రీ తిర్లై నిల్లలను.

మహిళల్లకు సంబంధించిన పది మంది సభ్యులు గల సంఘానికి శ్రీ జడ్. ఎ. అహమ్మద్‌ను నామినేట్ చేశారు.

అనుబంధ శాసనాల సంఘం అధ్యక్షులుగా శ్రీ జైశుక్‌లాల్ హాతీని, గృహ వసతుల సంఘం అధ్యక్షులుగా శ్రీ జోగేంద్రసింగ్‌ను నియమించారు.

## గుంటూరు జిల్లాలో 350 గ్రామపంచాయతీ ఎన్నికలు

### హైకోర్టుచే నిలుపుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 20 : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు తెలిపారు, 350 గ్రామాలలో పంచాయతీల ఎన్నికలను నిలుపుచేస్తూ, వానికి సంబంధించిన పార్టీలు తుది వోటర్ల జాబితాలను సవాలు చేస్తూ దాఖలు చేసిన రిట్ అర్జీల మీద ఉత్తర్వులు జారీ చేశారు.

ఎన్నికల కార్యక్రమం నిలుపు చేయబడిన గ్రామ పంచాయతీలలో గుంటూరు జిల్లాకు చెందిన నర్సారావుపేట తాలూకాలోని నిప్పర్లి, రేపల్లె తాలూకాలోని పెనర్లంక గ్రామాలు కూడా ఉన్నాయి.

కోర్టు వారు ఈ అర్జీల మీద ప్రభుత్వానికి నోటీసు జారీ ఉత్తర్వులు జారీచేసి, విచారణను మరొక తేదీకి వాయిదా వేశారు.

## పనసభద్ర పర్యంచ్ హత్య

### శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్ చర్య

హైదరాబాదు, మే 20: శ్రీకాకుళం జిల్లా పనసభద్ర గ్రామం ఫంచ్ శ్రీ కె. సూర్యనారాయణగారు ఈ నెల 18—19 తేదీ రాత్రి నక్సలైట్లు హత్యచేసారు. 100 మిమీరు గల పాత్రలు, పత్రాలు ఎత్తుకు పోయినట్లు పోలీసు కేంద్ర కార్యాలయానికి చేరిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

నీలకంఠపురం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నక్సలైట్లు పనిచేస్తున్నారు కనుక ఈ విషయం గాలింపు జరుగుతున్నదనికూడా ఈ పత్రికా సమాచారం తెలిపింది.




ఉత్కళ ఉదంతం

## రాయలసీమలో గ్రామీణ విద్యుత్ సరఫరాకు రు2కోటు

### అభివృద్ధి బోర్డుచే ప్రత్యేక నిధి రు. 4 కోట్లకు కేటాయింపులు

### కేంద్ర పథకం క్రింద ప్రతి జిల్లాలోను రు. 1 కోటికి పెగా ఖర్చు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 20 : రాయలసీమ ప్రత్యేకాభివృద్ధికి 1970—71లో మామూలు ప్రణాళికా ఖర్చుకాక అదనంగా కేటాయించిన రు 4 కోట్లు నిధిని వివిధ రంగాలకు కేటాయింపులు బరిపే విషయాన్ని, కేంద్రప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాం క్రింద అమలు చేయవలసిన పథకాలను గురించి పరిశీలించడానికి రాయలసీమ ప్రణాళిక, అభివృద్ధి బోర్డు కార్యవర్గం నిన్న హైదరాబాద్‌లో సమావేశమైంది.

బోర్డు అధ్యక్షుడు శ్రీ పి. బసిరెడ్డి యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నాలుగు కోట్ల రూపాయల నిధిలోను మొట్టసాగుకు సంబంధించిన ప్రదర్శన పథకాలు నీటిపారుదల, ఇనిజాల పథకాలకు పారిశ్రామికరంగంలో ప్రజెక్టు నివేదికల తయారీకి రు 19 లక్షలు కేటాయించారు. ఈ ప్రాంతాల క్రమ పద్ధతిని అభివృద్ధి చేయడానికి యీ విషయాలు ప్రాతిపదిక అని బోర్డు భావించింది. ఇలాంటి ప్రాథమిక వివరాలు యిదివరలో లేనందువల్లనే యీ ప్రాంతం వెనుకబడి వుండడానికి కారణమని భావించారు.

కేటాయింపులో యించు మించు ఏభై శాతం మేరకు రు 195/— లక్షలు గ్రామీణ విద్యుద్దీకరణకు కేటాయించారు. నీటిపారుదల సౌకర్యాలు లేనిచోట వ్యవసాయాభివృద్ధికి యీ విద్యుద్దీకరణ పథకాలు ఎంతో ఉపయోగపడతాయి. భారీ, మధ్యతరహా చిన్న తరహా నీటిపారుదల పథకాలు, ఆయకట్టు రోడ్ల అభివృద్ధికి రు 50 లక్షలకు పైగా కేటాయించారు.

బలహీన వర్గాల ప్రయోజనంకోసం బోర్డు కొంతమొత్తాన్ని ప్రత్యేకించింది. ఇందుకు దాదాపు రు 20 లక్షలు కేటాయించారు.

ఆయా జిల్లాలలో ఎదురయ్యే ప్రత్యేక సమస్యల నిమిత్తం ప్రతిజిల్లాలో ప్రత్యేక పథకాల అమలుకు కొంత మొత్తాన్ని బోర్డు కేటాయించింది.

భారత ప్రభుత్వం ఎన్నికచేసిన రాయలసీమనాలుగు జిల్లాలలోని గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల క్రింద 1970—71లో ప్రతిజిల్లాలోను రు 1 కోటి పైగా ఖర్చు చేయడానికి కూడా బోర్డు కేటాయింపులు చేసింది.

ఈ కార్యక్రమం యీ జిల్లాలలో భూములులేని కార్మికులకు ఉద్యోగాలు కల్పించడంతోపాటు ఉత్పత్తికికూడా సాయపడుతుంది. దుర్భిక్షకు బాగా గురిఅయ్యే ప్రాంతాలలో యీ కార్యక్రమాలను అమలు చేస్తారు.

## ఖైరతాబాద్ ఉపఎన్నిక

### 16 నామినేషనులు దాఖలు: అధికార కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ యాదగిరి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే20: ఖైరతాబాదు శాసనసభా నియోజక వర్గం ఉపఎన్నికలో పోటీకి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌డిప్యూటీ మేయరు శ్రీ పైడం రామచంద్రయ్యతో సహా మొత్తం 16 మంది నామినేషనులు దాఖలు చేశారు.

అధికార కాంగ్రెస్ పార్టీ వరు తమ అభ్యర్థిగా మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘం మాజీ— అధ్యక్షుడు శ్రీ ఎస్. యాదగిరిని ఎన్నిక చేశారు. తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థిగా శ్రీ నాగంకృష్ణా (కృష్ణారావు) పోటీ చేస్తున్నారు.

నామినేషనులు దాఖలు చేసిన వారిలో సికిందరాబాద్‌మాజీ— మేయరు శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం, జనసంఘ ప్రతినిధి శ్రీ నంద్కీనారాయణ, విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కుమార్తె పి. వి. రంగారావు, మున్సిపల్ కవున్సిలర్లు శ్రీ రామదాస్, శ్రీ డి. హరినారాయణరావు వున్నారు.

నామినేషనుల పరిశీలన గురువారం జరుగుతుంది. ఉపసంహరణలు మే 23. పోలింగు జూన్ 14.

నామినేషనులు దాఖలు చేసిన వారి పేర్ల జాబితా ఇది :

శ్రీయుతులు ఎన్. శంకరయ్య, ఎ. లక్ష్మీనారాయణ, నాగం కృష్ణారావు, పైడం రామచంద్రయ్య, ఎస్. ఆర్. వెంకటేశం, ఎస్. యాదగిరి, ఉస్మాన్‌బిన్‌పలేహ, పి. సూర్యప్రకాశరావు, శ్రీ రామదాస్, డి. హరినారాయణరావు, శ్రీ ఉమామహేశ్వర రావు, కె. కృష్ణయ్య, శ్రీ సత్యనారాయణ, శ్రీ ఎ. సర్దార్‌సింగ్, పి. వి. రంగారావు, శ్రీ పాపారావు.

## జూన్‌లో తెలంగాణా ఎన్.జి.ఓ.ల పోరాటం

### యూనియన్ అధ్యక్షుని ప్రకటన: ప్రధానమంత్రి వెలువరుపట్ల నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 20 :

తెలంగాణా ఎన్. జి. వోల యూనియన్ వారి కోర్కెలను ఈ నెల ఇరుకులోగా కేంద్ర ప్రభుత్వం పరిష్కరించని పక్షాన జూన్ నెలారంభంలో "పోరాటాన్ని" ప్రారంభించనున్నది.

ఈ యూనియను అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి నేడిక విషయాన్ని ఇక్కడ పత్రికా విలేకరులు సమావేశంలో వెల్లడించారు.

ఈ యూనియను ప్రతినిధి వర్గం మే 11న ప్రధాన మంత్రిని కలుసుకున్న ఫలితాలను వివరించడానికిగాను కార్యవర్గం అసాధారణ సమావేశం జరిపి, అన్ని విషయాలు పరిశీలించిన మీదట పోరాటానికి సంబంధించిన నిర్ణయానికి వచ్చినట్టు ఆయన వివరించారు.

యూనియన్ ప్రతినిధి వర్గం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో జరిపిన సమాలోచనల సరళిని గురించి శ్రీ కృష్ణారెడ్డి చాలా విరుత్సాహంగా చెప్పారు. తెలంగాణా ఉద్యోగుల సమస్యలు చట్టబద్ధమైన పద్ధతుల ద్వారా పరిష్కరించడానికి వీలులేదని ప్రధాన మంత్రి నిర్మొహమాటంగా చెప్పారని చెప్పడం జరిగింది.

తెలంగాణా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేసే ప్రయత్నాల ప్రభావాలు ఇతర రాష్ట్రాలలో కూడా కనిపించ గలవని ప్రధాన మంత్రి చెప్పడం జరిగిందని శ్రీ రామకృష్ణారెడ్డి విశదంగా వివరిస్తూ ఇలా అన్నారు:—

"చట్టబద్ధమైన పద్ధతుల ద్వారా ఉద్యోగుల న్యాయ సమ్మతమైన కోర్కెల పరిష్కారం సాధ్యపడదని దేశ ప్రధానమంత్రివారు తెలుపడంతో, తెలంగాణాఉద్యోగులు న్యాయం పొందడానికి ఏదో ఒక రకమైన ప్రత్యక్ష చర్య మాత్రమే తీసుకోవలసి వస్తుంది.

"కేంద్ర, రాష్ట్ర సంఘ సంఘాలు అనేవి ఏర్పడినాయి. కాని ఇవన్నీ కల్లనీళ్ళు తుడవడానికే. కేంద్రం నేటి నెల వరకు సంపిన 2501 ఫైలలోను ఇంత వరకు ఒక్కటి కూడా పరిష్కారం జరగలేదు. ఇందులో 300 ఎస్. జి. వోల కేసులు వున్నాయి. వారి పిర్యాదులు ఇప్పటికీ తెలుసుకున్నారు. వాని సరిదిద్దడం కేంద్రం పూనుకోవడం లేదు. కాని ఇవి కూడా ఇంత వరకు అమలు జరగలేదు.

తెలంగాణా ఉద్యోగుల రాష్ట్రపతి ఆదేశించి తీర్పు చెప్పిన కేసులు 30 వరకు ఉన్నాయి. కాని వీనిని కూడా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపినట్టు కనిపించదు. వీనిలో కొన్నింటికి సంబంధించిన కోర్టు ధిక్కారం అర్జీలు కూడా దాఖలు చేయబడిన సందర్భాలు వున్నాయి.

కేంద్రం నిర్లక్ష్య ధోరణి, రాష్ట్ర ప్రభుత్వం సమతిల్ల ప్రేమ కారణంగా తమ కష్టనష్టాల నివారణకు, న్యాయం పొందడానికి తెలంగాణా ఉద్యోగులు ప్రత్యక్ష చర్యకు పూనుకొనడం మినహా మరొక మార్గం కనిపించడం లేదని శ్రీ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

మే నెల చివరలోగా కేంద్రం ఏలాంటి చర్య తీసుకొనినప్పుడు, తమ యూనియన్‌లోని 60 వేల మంది ప్రాథమిక సభ్యులను జూన్ నెల ఆరంభంలో సంప్రతించినప్పుడు తాత్కాలికంగా ఆదుపని తీసుకొనవలసిన చర్యను గురించి నిర్ణయించ గలదన్నారు.

—:o:—

## మంగళూరులో న్యూమ్యూనియా ముప్పు

జునాగఢ్, మే 20: గిర్ అటవీ ప్రాంతంలో నీటి కొరత వడగాడ్పులవల్ల వన్యమృగాల ప్రాణాలకు ముప్పు ఏర్పడింది.

## ఉష్ణోగ్రత

విజయవాడ, మే 20 : విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 98.6 డిగ్రీల (ఫారెన్‌హైట్).

బనాండీలో ప్రధాన మంత్రి

## ఆగ్నేయ రైల్వే

### ఎంప్లాయిమెంటు నోటీసు

నెం. E/Rect/3/S & T/డైరెక్ట్ రిక్రూట్/70

ఈ రైల్వేకు చెందిన ఖరగ్‌పూర్ డివిజన్ నందలి యీ క్రింద వివరించిన ఉద్యోగముల నిమిత్తము దరఖాస్తులు కోరబడుచున్నవి.

[i] అప్రెంటిస్ ఫిట్టర్ మెయింటెనెన్స్ III వ గ్రేడ్—ముగ్గురు. [షెడ్యూల్డు కులము—ఒకటి, షెడ్యూల్డు తెగ—ఒకటి]. [ii] బ్లాకు మెయింటెనెన్సర్—III వ గ్రేడ్—పదిమంది. [షెడ్యూల్డు కులము—రెండు, షెడ్యూల్డు తెగ—రెండు, మాజీ సైనికోద్యోగులు—ఒకటి] [iii] టెలి కం. మెయింటెనెన్సర్—III వ గ్రేడ్—తొమ్మిది మంది [షెడ్యూల్డు కులము—రెండు, షెడ్యూల్డు తెగ—ఒకటి].

జీతము స్కేలు: రు 110— రూ 180 పి. ఎస్. వయస్సు: 18 నుండి 25యేండ్లు వయోపరిమితి 1—5—1970కి సరిపోవలెను.

అర్హతలు: [i] మిడిల్ స్టాండర్డు వరకు తప్పక చదివియుండవలెను [ii] మెట్రిక్యులేషన్ లేక దానికి సమానార్హత ప్రత్యేకంగా కోరబడును. [iii] స్కిల్డ్ ఎలెక్ట్రికల్ ఫిట్టర్‌గా కనీసము 3 యేండ్ల అనుభవము వుండవలెను లేదా యే టెక్నికల్ స్కూలు లేక సెంటర్ నందు యిందుకు సంబంధించిన ఫిట్టర్స్‌కోర్సు పూర్తిచేసి, కనీసము 2 యేండ్ల ప్రత్యక్షానుభవము పొందియుండవలెను.

శిక్షణకాలము: 12 నెలలు. అప్రెంటిస్ కోర్సు పూర్తిచేసియున్న వారికి లేక నిర్దిష్టపుగల ట్రేయినింగు సంస్థలందు ట్రేయినింగు పొందిన వారికి మేనేజిమెంటు వారు తగిన రీతిగా కాలపరిమితి తగ్గింపవచ్చును.

సెక్యూరిటి డిపాజిట్టు: రు. 25. ఎన్నుకొనబడిన అభ్యర్థులు రైల్వేవారికి అగ్రిమెంటు వ్రాసి యివ్వవలసి యుండును.

స్టయిఫండు: నెలకు రు. 55/—మరియు యివ్వవలసిన విశేషముగా డి. ఏ. యివ్వబడును.

స్త్రీలు దరఖాస్తు చేయరాదు.

శిక్షణ విజయవంతంగా పొందిన తరువాత ఉద్యోగము నియమై యిట్టివారిలియువ బడవు.

రైల్వే సర్వీస్ కమీషను వారి నిర్ణీత ఫారములో దరఖాస్తు దాఖలు చేయవలెను. సదరు ఫారమునకు రు 2 [షెడ్యూల్డు కులములు & షెడ్యూల్డు తెగల అభ్యర్థులైనచో 0—50 పైసలు] వెల్లించి ముఖ్యమైన స్టేషనులన్నింటిలో దేనినుండైనా పొందవచ్చును. దరఖాస్తుతో వయస్సు, విద్యార్హతలు, అనుభవం, కులమైనచో [షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థులు మాత్రం] లకు సంబంధించి సర్టిఫికేట్లు అటెస్టెడ్ కాపీలు జతపర్చి సదరుదరఖాస్తును డివిజనల్ పర్సనల్ అధికారి, ఆగ్నేయరైల్వే, ఖరగ్‌పూర్, ఖరగ్‌పూర్ [పిన్కు] మిద్నపూర్ జిల్లా వారికి రిజిస్ట్రేడు పోస్టులో, కడపటిమాట స్టిగ్, బ్లాక్ మరియు టెలికం మెయింటెనెన్సర్‌గా రిక్రూట్‌మెంటు పొందుటకు" అని వ్రాసి, తేది 16—6—70వ తేదీ లోపల అందకుముందే చేరుటకు పంపవలెను.

వాస్తవ వయోపరిమితి తగ్గింపులు [ఎ] షెడ్యూల్డు కులములు/షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు 5 యేండ్ల [బి] తేది 1 జనవరి 1962 వ తేదీ అటు తరువాత తూర్పు పాకిస్థాన్ నుండి ఇండియాకు వలసవచ్చిన నిరుద్యోగులకు [ఇట్టి వర్గమువారు తాము నివసిస్తున్న ప్రాంతమునకు చెందిన క్యాంపు కమాండెంటు, లేక దండకారణ్య ప్రాజెక్టుల ట్రాన్సిట్ పింటర్, లేక వివిధరాష్ట్రములందలి రిలీఫ్ క్యాంపుల క్యాంపు కమాండెంటు లేక డిస్ట్రిక్టు మేజిస్ట్రేట్స్‌నుండి పొందినసర్టిఫికేట్లు దాఖలు చేయవలెను. తేది 1 జూన్ 1963వ తేదీన

[illegible] వయస్సుపైన బ్రహ్మనుండియు, తేది 1 నవంబరు 1964వ తేదీ లేక అటుపైన సిలోన్ నుండియు వలసబడినవారు సరియైన సర్టిఫికేటు దాఖలు చేసిన యెడల, 30 యేండ్ల వయస్సువరకు [సి] రాజ్యాంగ మార్పులవలన తూర్పు ఆఫ్రికాదేశములైన కెన్యా వగైరాలనుండి ఇండియాకు వలసవచ్చిన భారతీయులకు సరియైన సర్టిఫికేట్లు చూపిన యెడల తగ్గింపవలసినంతవరకు [డి] 30 యేండ్ల వయస్సుకు మించకుండా యుద్ధంలో పనిచేసి వచ్చిన అభ్యర్థులకు, వారి యుద్ధపు సర్వీసు మరియు సైన్యంలో చేసిన సర్వీసు కలసిన కాలము వరకు [ఇ] రిజర్విస్టులకు 30 యేండ్ల వయస్సు వరకున్ను [ఎఫ్] కాజ్యవల్ లేబరు మినహా రైల్వేలో పనిచేయుచున్న యితర ఉద్యోగులకు రూల్సు ప్రకారము యివ్వదగినంత మేరకు, [జి] దేశరక్షణలో పని చేసిన మాజీ సైనికులకు 30 యేండ్ల వయస్సుకు పరిమితియై, వారి దేశరక్షణ సర్వీసుకు మరి 3 యేండ్లు కలిపియు, వయోపరిమితి సడలింపులు చూపబడును.

దరఖాస్తుకు అంటించే ఫోటోగ్రాఫు లేకుండా అభ్యర్థి తన దరఖాస్తుఫారంతో పాస్ పోర్టు ప్రమాణం ఫోటో గ్రాఫులు మరియు మూడు జతపర్చి పంపవలెను.

పై ఉద్యోగములందు నిరుమింపబడిన వ్యక్తి, అవసరమైన యెడల మిలిటరీ సర్వీస్ చేయవలసియుండును. సదరు సర్వీస్ టెరిటోరియల్ ఆర్మీకి చెందిన రైల్వే ఇంజినీర్ యూనిట్ యెన్నుకోబడిన యెడల సదరు టెరిటోరియల్ ఆర్మీ సర్వీస్‌నందు 7 యేండ్ల కాలమున్నూ, టెరిటోరియల్ ఆర్మీ రిజర్వుకు యెన్నుకోనబడిన యెడల 8 యేండ్ల కాలమున్ను, లేక యీ విషయమై యెప్పటికప్పుడు నిబంధనల ప్రకారము సర్వీస్ చేయవలసి యుండును. వయస్సు, అర్హతలు, అనుభవము వగైరాలకు అవసరమైన సర్టిఫికేట్లు అటెస్టెడ్‌కాపీలతోను, ఫోటోలతోను పంపవట్టియు, సరిగా నింపకం చేయక, లేక భర్తీచేయక, తప్పులు దిద్దులతో పంపివట్టియు, అటెస్టేషనులు సరిగా లేనట్టియు వివిధ రకములైన సరిలతో భర్తీ చేసినట్టియు నమూనా ప్రకారము పంపనట్టియు దరఖాస్తులు వెంటనే నిరాకరింపబడును.

డివిజనల్ పర్సనల్ ఆఫీసర్
ఖరగ్‌పూర్

## సవరణ

19—5—70 తేది ఆంధ్రపత్రిక మొదటి పేజీలోని గుడివాడ విశ్వభారతి విద్యానికేతన్ ప్రకటనలో బి. ఇడి. సైన్సు టీచర్లు కావలయునని కూడ చేర్చుకొన గలరు.

## కావలెను

కోరియంటల్ సంస్కృత కళాశాల,
భీమవరం, వ. గో. జిల్లా.

సై కళాశాలకు భాషాప్రవీణ—3రు, విద్యాప్రవీణ—2రు — I లేక II class అర్హతగల పండితులు కావలెను.

తమ అర్హతలు, సర్టీసు వివరించుచు తేది. 6—6—70రోగా అప్లికేషన్లు కరస్పాండెంటువారికి, కాపీ ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రారువారికి పంపవలెను.

పాలూరి రామమూర్తి, బి.ఏ.బి.ఎల్.,
కరస్పాండెంటు, సంస్కృత కళాశాల
భీమవరం ది. 20—5—70

ప్రతి పిల్లవాడు కోరే
శ్రీ మోహన్ డిక్షనరీ
శ్రీ మోహన్‌ల కీ ప్యాసు (కీ) లు
శ్రీ మోహన్ పెన్సు పేపర్సు
నేడే తీసుకొనండి
3 వ తే. నుంచి 10 వ తే. వరకు
మెట్రిక్, కాలేజిపిల్లలకు ఉపయుక్తము.
ప్రతిపూరిలో ప్రతిషాపులోకూడ దొరకును
శ్రీ మోహన్ బుక్ డిపో
సామరాంగం చౌక్, విజయవాడ—1

## WANTED

ఆంధ్ర గవర్నమెంటు జరుపు క్రాఫ్ & డ్రాయింగు కోర్సులకు, 4 వలెల శిక్షణ పొందుటకు 8వ క్లాసునుండిPUC. వరకు చదివిన విద్యార్థి విద్యార్థినులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. మెరిట్ స్కాలర్ షిప్ యొక్క అనుకూలములు గలవు. ఆమలాపురం, కాకినాడ అనంతపురం, విజయనగరం, మొదలగు మా బ్రాంచీలలో చేరదలచినవారు పూర్తి వివరములు అప్లికేషను కొరకు దిగువ H.O. కు రు1/— M.O.చేసి పొందవచ్చును.

S. V A T Institute,
Rama Rao Peta. KAKINADA-4

## కావలెను

ఈ దిగువ నుదహరించిన అర్హతలు కల్గినవారు వ్యవసాయ మేస్త్రీలుగా పని చేయుటకుఆంధ్రప్రదేశ్‌లో ఒకచోట పార్టీకి కావలియును.

1) ఎస్.ఎస్.ఎల్.సి. ఉత్తీర్ణులై యుండవలెను
2) వ్యవసాయ శిక్షణ పొందిన సర్టిఫికేట్.
3) మంచి శరీరదారుఢ్యము, సైకిలు త్రొక్కుటయందు అనుభవము ఉండవలయును.
4) వయస్సు 20నుండి 30 సంవత్సరములు
5) పంచదార మిల్లులో పనిచేసియున్నవారు

ప్రత్యేక అర్హతగా పరిగణింపబడును.

దరఖాస్తులు స్వదస్తూరితో. బాక్స్ నెం. 1323,C/0ఆంధ్రపత్రిక,విజయవాడ3కు 28—5—70తేది లోపల పంపవలయును

## అమ్మకము

మా కంపెనీలో అన్ని విధములైన టేకు మ్రానుతో చేయబడిన సీపాలు, తొట్లు తక్కువ ధరలకు దొరుకును. కావలసినవారు ఈ క్రింది విలాసమునకు వ్రాయండి."
Dickinson & Co., 23, Officer's Line, Vellore. (N. A.)

## నైజామ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెండర్లు

వస్తువు బాయిలర్ వర్షేనులు మూడింటిని విడదీసి, స్టెయిన్‌లెస్ వర్షేనులు నిర్మించుటకై టెండర్లు కోరబడుచున్నవి. ఈ పనికి కావలసిన సామగ్రి అంతయు మాచే సమకూర్చి చేయబడును.

చేయవలసిన పనివివరములు, మరియు అందుకు సంబంధించిన షరతులు, నిబంధనలు కాపీలు అభ్యర్థనద్వారా స్టోర్స్ & పర్చేస్ మేనేజర్, నైజామ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, షాకార్‌నగర్, నిజామాబాద్ (ఏ.పి.) వారినుండి పొందవచ్చును.

టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది 30-5-1970 పా॥ 3 గంటలు.

## నైజామ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెండరు నోటీసు

స్టైల్డ్ స్టీలు మరియు పాత యినుము యంత్ర పరికరములుగల 100 మెట్రిక్ టన్నుల మెల్టింగ్ (స్క్రాప్) తుక్కు విక్రయించుటకై టెండర్లు కోరబడుచున్నవి.

ఆసక్తిగలవారు, యీ సామగ్రిని ఫ్యాక్టరీ స్థలమునందు తనిఖీ చేసికొని స్టోర్స్ & పర్చేస్ మేనేజర్, నైజామ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, షాకార్‌నగర్ నిజామాబాద్ (ఏ.పి.) వారినుండి అమ్మకమునకు సంబంధించిన షరతులు మరియు నిబంధనలు పొందవచ్చును.

టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది 12-6-1970 పా॥ 3 గంటలు.

సత్తెనపల్లి సర్పంచ్ హత్యకేసు :

# సర్వారావు పెటకోర్టు ఆవరణలో ముద్దాయిల శపథం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మే 20: సత్తెనపల్లి సర్పంచ్ డాక్టర్ చతుర్వేదుల సీతారామశాస్త్రి హత్య కేసు మొన్న రెండవ రోజు ఇక్కడ అదిషనల్ జ్యుడిషియల్ సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ ఎస్. శ్రీరాములుగుప్త ముందు విచారణ జరిగింది. ప్రాసిక్యూషన్ తరపు మొదటి సాక్షి శ్రీ గద్దె ఫకీరయ్య క్రాస్ పరీక్ష పూర్తి అయింది. ప్రాసిక్యూషన్ తరపున రెండవ సాక్షి శ్రీ బత్తుల ఆంజనేయులు క్రాస్‌పరీక్ష ప్రారంభమయింది. ముద్దాయిల తరపున న్యాయవాదులు శ్రీ కరా సరసింహారావు, శ్రీ మండవ బావయ్యచౌదరి క్రాస్‌పరీక్ష జరిపారు. ప్రాసిక్యూషన్ తరపు మొదటి సాక్షి శ్రీ గద్దె ఫకీరయ్య క్రాస్ పరీక్షలో ఈ విధంగా చెప్పారు:

ఫకీరయ్య : రెండవ ముద్దాయి:1967 సంవత్సరంవరకు శ్రీ శాస్త్రి స్నేహితుడుగా ఉన్నారు. రెండవ ముద్దాయి ప్రస్తుతం గుంటూరునుండి వస్తున్నారు. 1967 ఎన్నికల్లో నేను ఎవరికి పనిచేయలేదు. శ్రీ వావిలాలకు వోటు చేశాను. శ్రీ కృష్ణబ్రహ్మం (రెండవ ముద్దాయి), వరసింహారావు (అయిదవ ముద్దాయి)కు పనిచేశారని వారిపర్యటన్ చెప్పిన దానిని బట్టి తెలిసింది. రెండవ ముద్దాయి5వ ముద్దాయికి వోట్లు ఇవ్వమని చెప్పినది నేను ఎక్కడా చూడలేదు. నాకు వోటు సత్తెనపల్లిలో ఉన్నది. నేను వావిలాకు వోటు చేశాను. అదీ నా గుర్తు. 67 జనరల్ ఎన్నికలలో నా వోటు ఏ లిస్టులో నమోదు అయినదో చెప్పలేను 65 జనవరినుంచి 66 జనవరి వరకు గుంటూరులో కాపురమున్నాను. ముద్దాయిల న్యాయవాది శ్రీ కరా వరసింహారావు శ్రీ ఫకీరయ్యను క్రాస్‌పరీక్ష చేయగా ఇలా చెప్పారు:

శ్రీ ఫకీరయ్య: కమ్యూనిస్టు సిద్ధాంతాలతో నాకేమీ తగాదాలేదు. నేను సొంత పనికోసం కమ్యూనిస్టుపార్టీనుంచి బయటకు వచ్చినాను వ్యాపారం చేద్దామని పొలములు అమ్ముకున్నాను. సత్తెనపల్లిలో, గుంటూరులో హోటల్ వ్యాపారం చేసినాను. 1964సత్తెనపల్లిలో, 1955 గుంటూరులో చేసినాను. కాల్‌డ్రింక్ షాపు, హోటల్‌కూడా ఉన్నది. నష్టము వచ్చిమానివేసినాను. 1943 సంవత్సరంనుంచి సంఘ సేవ చేస్తున్నాను. 1967 సంవత్సరంలో సత్తెనపల్లిలో నా భార్యకు వోటు ఉన్నట్లు గుర్తులేదు. గుంటూరులో ఉన్నట్లు గుర్తు. నా భార్య ఒక్కతే కువార్తా కావటం వల్ల తరచు వాళ్ళ తండ్రి ఇంట్లో ఉండేది. అందువల్ల గుంటూరులో వోటు ఉన్నది. 5,6 సంవత్సరములనుంచి నా భార్య గుంటూరులో ఉన్నది. 5, 6 ఏండ్లనుండి గుంటూరు సత్తెనపల్లిలో ఉంటున్నాను. సత్తెనపల్లిలో నా తల్లిగారు నాకు వంట వండిపెట్టేవారు. వావిలాల గోపాలకృష్ణయ్య కమ్యూనిస్టుపార్టీ అండతో నిలబడ్డారు. ఒకప్పుడు గోపాలకృష్ణగారుకూడా కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడుగా ఉన్నారు. 65 పంచాయితీ ఎన్నికల్లోశాస్త్రిగారిని ప్రతిపాదించినది 1వ ముద్దాయి. నాకు తెలిసినంతవరకు శాస్త్రిగారి పార్టీవారు చేసిన దురంతం జాన్‌ఖాన. 1969 జరై శాస్త్రిగారుపార్టీ మరే ఇతర దురంతములు చేసినట్లు నానోటీసులోకి రాలేదు. సైదులు జాన్ అనేవారు జాన్‌ను చంపినారని వినికిడి. జాన్ కేసు పెండింగులో ఉంది. పై ఇద్దరు కేసులో ముద్దాయిలు.

శాస్త్రిగారి కుడిభుజం బికారి. ఈ కేసులో సాక్షి ఎదమ కు భుజము హాస్పేన్, ఆ హాస్పేన్ సైదులు, జాన్‌ల తండ్రి. హిందూపురంలో శాస్త్రి ముఖ్యులుగా గుంటూరు వెంకయ్య ఘంటా రాఘవయ్య, బత్తులవారి కుటుంబము శాస్త్రి అభిమానులు కలరు. డాక్టర్ గోగినేని కోటయ్య, డాక్టర్ సుబ్బయ్య, శ్యామల వెంకటేశ్వరరెడ్డి గ్రామ పార్టీలో ఏ పార్టీకి చెందినవారు కాదు. వారు మధ్యవర్తులుగా వుంటారు. శాంతి సంభాషణలు జరుపమని గ్రామములో మమ్ములను ఎవరూ కోరలేదు. మేమంతట మేమే ఈ పనికి పూనుకున్నాము మేము నలుగురము ఒక బృందముగా శాంతి ఏర్పాటుచేద్దామనుకున్నాము. 1969జూనులో ప్రారంభించినాము.

శాంతి సంభాషణలు ప్రారంభమైన తర్వాత జూలైలో జాన్‌హత్యా, 70 జనవరిలో శాస్త్రి హత్య జరిగాయి. నాకు యీ రోజుకు కూడా కమ్యూనిజం అభిమానం. అది దేశములో రావాలని ఇప్పటికీ అభిలషిస్తున్నాను. శాస్త్రి 1948నుంచి, పనిపోయేవరకు ఏ పార్టీ అభిమానులో నాకు తెలియదు. 1948 సంవత్సరములో కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడు. పాకలపాడు కర్ణంగారు బ్రాహ్మణరావుగారు తెలుసు శాస్త్రిగారి పార్టీలో బ్రాహ్మణరావుగారు లేరు. శాస్త్రిగారి వద్దకు నేను తరచుగా వెళ్ళుతుంటాను. గనుక ఆ విషయం తెలుసు. వావిలాల గోపాలకృష్ణయ్య గారి తరపున బ్రాహ్మణరావుగారు పని చేశారేమో నాకు తెలియదు. శాస్త్రిగారితో నాకు 25, 30 ఏండ్లనుంచి పరిచయమున్నది. అప్పటినుంచి వావిలాలతోనాకు పరిచయం. గుంటూరులో వావిలాల వీరభద్రరావుగారు కలరు. ఇంటి పేరునుబట్టి వావిలాల బంధువురావచ్చు. నాకుమాత్రము స్వయంగా తెలియదు. వీరభద్రరావు గుంటూరులో పాకకు వ్యాపారము చేయుదు. నేను కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడుగా వున్నప్పుడు ఆయన కూడా సభ్యుడే. ఆయన 1950కి పూర్వం సత్తెనపల్లిలో వున్నారు.

నేను, శాస్త్రి, వావిలాల, వీరభద్రరావు కమ్యూనిస్టుపార్టీలో వున్నప్పుడు కలసికట్టుగా పనిచేస్తూవుండేవారము. శాస్త్రిగారు,వీరభద్రరావుగారు గుంటూరులో అరుణాఅండ్‌కంపెనీ పెట్టి డీజిల్‌ఇంజను వ్యాపారము చేసినారు. వీరభద్రరావు ఇప్పుడు కూడా కమ్యూనిస్టు పార్టీ లభిమానియేమో తెలియదు.

క్లబ్‌లో నేను సభ్యుడను కాదు.5.5.69 పోలీసు కాల్పులు జరిగిన రోజున నేను రాజీ ప్రయత్నములు చేయలేదు. ఆ రోజున నాయకులు ఇద్దరు లేరు.

జాన్‌హత్య జరిగిన తర్వాత శాస్త్రిగారి వద్దకుగాని, ఒకటవ ముద్దాయి వద్దకుగాని వెళ్ళి, శాంతిప్రయత్నములు చేయలేదు.

24—1—70 వెంకటేశ్వర్లు ఇంటికి వెళుతుముందు ఇతర శాంతి సంఘ సభ్యులతో నేను చర్చించ లేదు. నేను వెళ్ళివచ్చిన తర్వాత కూడా నేను ఇతర శాంతి సంఘ సభ్యులతో చర్చించ లేదు. నేను రిపోర్టు యిచ్చుటకు ప్రయత్నించ లేదు. 24వ తారీఖు నుండి శాస్త్రిగారు మరణించిన వరకు నేను ఏ రాజీ ప్రయత్నము చేయ లేదు. 24వ తారీఖునుండి రాజీప్రయత్నము చేయ లేదు.

1వ ముద్దాయి(వెలుగూరి వెంకటేశ్వర్లు) ఇంటి కాంపౌండు దాటగానే ఖాళీ స్థలము గలదు. తర్వాత పార్టికో, తర్వాత వరండా, తరువాత ముద్దాయిలు సమావేశమైనగది. 1వ ముద్దాయి పూళ్ళోవున్న హైస్కూల్ కమిటీ కార్యదర్శి అని నాకు స్వయముగా తెలియదు. మరణించినది సర్పంచ్ అని 1వ ముద్దాయి పంచాయితీ సభ్యుడని తెలుసు. 1వ ముద్దాయి ఇంట్లో నౌకరు ఉంటా డేమో నన్నుడూ చూడ లేదు. ఆయన ఇంట్లో నౌకరులను చూడలేదు. నేనుకాంపౌండుదాటి గది వరకు వెళ్లనప్పుడు మనుషులు ఎవరూ కనిపించ లేదు. వళ్ళు లోపల రహస్యముగానే మాట్లాడుతున్నట్లుగా వుంది. నేను ధ్వనిని బట్టి రెండు, 5 ముద్దాయిలను గుర్తుపట్టాను. నేను లోపలకు వెళ్ళబోయే ముందు వరండాలో ఒక్క నిముషము నిలబడ్డాను. లోపల 5 నిముషములు ఉన్నాను. ఆ గది 14X12 అడుగులు వుంటుందని అంచనా. ఆ గదిలో సామగ్రి ఏమీ లేదు. ఆ గది వరండాకు ఎదురుగా వున్నది. వరండాకు రెండు ప్రక్కల గదులు వున్నాయి. లోపల వున్న మనుష్యులను నేను లెక్కపెట్టలేదు. నేను వళ్ళపేర్లను జాబితాలో రాసుకోలేదు. నేను శాస్త్రిగారితో 15 మంది పేర్లు చెప్పలేదు. నేను వళ్ళకు రిపోర్టు యివ్వనని పలహా యివ్వలేదు. సమావేశమైన గదికి బోర్డింగ్ ఏర్పాటు వుందో లేద నేను చూడ లేదు. నేను 3వ ముద్దాయి, 5వ ముద్దాయిలో కలిసి వడ్లపల్లిలో కమ్మవారి ఒట్టు అడుగుతూంటే చూచినాను. ఎల్. డబ్ల్యు.జి డోకెనయిల్లమీంద ఎగ్జిబిట్ 3 (ఉత్తరము) నాకు ఇచ్చినాడు. 17.7.69 తేదీ ఉత్తరము నాకు యిచ్చినాడు. ఆ ఉత్తరం ఆ తేదీన వ్రాసినదే. ఆ ఉత్తరం యాల్లమందకు పోస్టు ద్వారానో, దూత ద్వారా పంపారో నాకు తెలియదు. శాస్త్రిగారికి పంపినాడని తెలుసును. శాంతిసంఘమువారు తగు చర్యలు తీసుకోవలసిందని ఎగ్జిబిట్ పి.3 నాకు యిచ్చినారు. నాకు యిచ్చినప్పుడే శాస్త్రిగారి సంతకం కొట్టినట్లు వుంది. ఎందుకు కొట్టినారో కారణం తెలియదు. నేను ఈ ఉత్తరం మిగతా శాంతి సభ్యులకు చూపించినాను. పోలీసులకు చూపించ లేదు. నావద్దనే ఇంటిలో పెట్టినాను. శాస్త్రి చచ్చిపోయిన తర్వాత బయటకు తీసినాను. నన్ను పోలీసు వారు విచారించినప్పుడు ఉత్తరము కరపత్రము ఇచ్చినాను. ఉత్తరము శాస్త్రిగారిదే. అది మేము సృష్టి చేసినది కాదు. కరపత్రము ఏప్రిల్ నెలలో నదినాడు.

28వ తారీఖున జనం మధ్యలో ఉండటం వల్ల, 29వ తారీఖున నా పాత్ర గురించి ఆలోచించుటవల్ల, కుట్రను గూర్చి ఎవరికీ చెప్పలేదు. బయటపెట్టిన ఎడల ఏ బాధలకు గురికావలసి వచ్చునో అని చెప్పలేదు. అందువలన ఇతరులకు చెప్పకుండా పోలీసులకే చెప్పినాను.

### బత్తుల ఆంజనేయులుసాక్ష్యం

ప్రాసిక్యూషన్ రెండవ సాక్షి బత్తుల ఆంజనేయులు ఇలా సాక్ష్యమిచ్చినాడు. వారు ముద్దాయిలు అంతా తెలుసు. శాస్త్రిగారు కూడాతెలుసును.శాస్త్రిగారికి, వెంకటేశ్వర్లుకు పార్టీలు ఉండేవి. ఇరు పార్టీలమీద పోలీసు వారు సత్తెనపల్లిలో, సర్వరావుపేటలో కేసులు పెట్టినారు. 20—1—70న నేను సత్తెనపల్లినుంచి సర్వరావుపేట వెళ్లినాను. నేను సర్వరావుపేటలో నా పిన్నిగారి ఇంటికి వెళ్లి భోజనముచేసి, పండుకుని, 3 గంటలకు బస్సు స్టాండు వద్దకు వెళ్లినాను. బస్సుస్టాండులో డోకిన సీతయ్య కనుపడినాడు. ఇద్దరము పలకరించుకున్న తర్వాత సీతయ్య మన వూరి కేసు జడ్జి కోర్టులో జరుగుచున్నది. చూసి వద్దాము పస్తావా అని అడిగినాడు. జరిగిన చెప్పి కోర్టుకు వెళ్లినాము. అప్పుడు 4 గంటలు అయింది. కోర్టుకు ఎవరుకూడా నేను చెప్పుకుండ కొంచెంసేపు ఉద్రేకముగా మాట్లాడుకుంటున్నారు. మేము ఇద్దరము అక్కడకు వెళ్లి కూర్చున్నాము. అప్పుడు 5 వ ముద్దాయి (వూనుకొండనరసింహారావు) శాస్త్రిగారిని భూమిమీద లేకుండాచేస్తేఆయనపార్టీ విన్నాభిన్నమై పోతుంది. అ స్సు డు నెట్టుకోటాలు, ఛగములు ఉండవు. వాళ్ళ మనకు రోజదలారు అన్నాడు. రెండవ ముద్దాయి తప్ప మిగతా ముద్దాయిలందరూ అక్కడున్నారు. ఆయనవ ముద్దాయి నీ అందరికి ఇష్టమేనా అని అడిగాడు. అందరికీ ఇష్టమేనని మేమంతా ఇదివుమన్నారు అన్నారు. కృష్ణబ్రహ్మంగారిని కూడా కలుసుకుని చేద్దామనుకున్నారు. 1వ ముద్దాయి అట్లాగే కలుక్కుని చేద్దామన్నారు. ఇంటికే వేరు సీతయ్యా వళ్లి ఇక్కడే కొట్టుకుంటున్నారు. మనం వెళదాం పదండి అని బస్సుస్టాండుకు వచ్చి సత్తెనపల్లి వెళ్లినాము.

క్రాస్‌పరీక్షలో పార్టికి 9వ ముద్దాయిని చూపించగా హనుమయ్య అని చెప్పినాడు 12వ ముద్దాయి పేరు సరిగా చెప్పినాడు 8వ ముద్దాయిని చూపమనగా వెంకట్రాయుడును చూపించినాడు. 11వ ముద్దాయిని సరిగా చూపించినాడు.

క్రాస్‌పరీక్షలో ఇలా చెప్పాడు. మా పిన్నయ్య, దేవరపల్లి రాములుమీద పోటీ చేసి గెలిచినాడు.

సర్వరావుపేటలో ఏమి మాట్లాడుకుంటున్నారో చూద్దామని వేచిచెట్టు దగ్గరికి వెళ్లినాను. మేము కోర్టు లోపలికి వెళ్లలేదు లోపల కేసు జరుగుతోందని జమాను చెప్పినాడు. మేము కోర్టు దగ్గరికి వెళ్లింది. కేసు చూద్దామని.

5వ ముద్దాయి శాస్త్రిని భూమిమీద తిరగనీయమనిఅంటే మాకు భయమువేసింది. వీళ్ళు యిక్కడ కొట్టుకుంటున్నట్లు వున్నది. మనకెందుకుఅని మేము వెళ్ళినాము.

నేను చదువుకోలేదు. 20—2—57 నా పెళ్ళి జరిగినది. ఆ వేళ తారీఖు తెలిసినది. మా పిన్నమ్మ మద్రాసు వెళ్ళి కంటికి ఆపరేషను చేయించుకొని వచ్చినది. మామాన్న ఆమె భర్త చిన్నయ్య, పెద్దయ్య బిడ్డలు. 18.1.70 ఆమె మద్రాసు నుంచి వచ్చింది. ఆమె బస్సు కండక్టరు వెంకటేశ్వర్లు ద్వారా 19వ తారీఖు ఉదయం కబురు చేసినది. ఊళ్లో పార్టీలతో నాకు సంబంధము లేదు. నేను, వళ్ళు మాట్లాడుకుంటున్నా, వారి వద్దకు పోను. ఆ రోజు జడ్జిగారి కోర్టులో శాస్త్రిగారి మనుష్యులు బికారి, కత్తెర రాములు వగైరా మనుష్యుల మీద గృహదహనం కేసు జరుగు తున్నది. ఆ కేసు ముద్దాయిల్లో నాకు బంధువులు గాని, స్నేహితులుగాని లేరు. తీతయ్యకు వున్నారేమోనాకు తెలియదు.

నేను 14 మందికి గజము దూరములో కూచున్నాను. వారు మనుష్యులను పలుకరించ లేదు. మేము వారిని పలుకరించ లేదు. సర్వారావుపేటలో ఏ పేటలో కోర్టు వుందినాకు తెలియదు. ఆ కోర్టుకు నేను ఎప్పుడూ వెళ్ళ లేదు. దిశలు, దిక్కులు తెలియదు. దిక్కుల చూపించలేను.

నేను ఇళ్ళుకట్టడములో పని చేస్తాను. నేను మేస్త్రీ చూపించినట్లు కట్టుతాను.

5వ ముద్దాయి శాస్త్రిని భూమిపై కనిపించ నివ్వనని అన్నప్పుడు మిగతా 13 మంది సరే అని తలకాయఊపినారు. 13మంది ఒక్కసారి సరే అన్నారు. అక్కడ వున్నప్పుడు లెక్కచేస్తే 5వ ముద్దాయితప్ప, 13 గుగురు వున్నారు. నాదరకు చేసే లెక్క చేసుకున్నాను. వళ్ళపేర్లు వ్రాసుకోలేదు.

నేను మొదట్టమొదటి సారిగా పోలీస్‌వారికి చెప్పినాను. అంతకుముందు ఎవరికి చెప్పలేదు. మాకు గంటావారికి ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో దొమ్మీకేసు జరిగింది. అందులో నేను ముద్దాయి. నాకు వోటు వున్నది. నేను ఏ పార్టికి చెందని వాడను. నేను ఎవరికి వేసిందీసరు చెప్పదలుచుకోలేదు. నేను శాస్త్రిగారి పార్టికి చెందిన వాడనుకాను. 1వ ముద్దాయి నామీద పోలీస్ రిపోర్టు యిచ్చినది నాకు తెలియదు. నేను శాస్త్రిగారికి కోర్టులో జామీను వున్నాను పోయిన సంవత్సరము. ఆయన ఇంకో మూడు రోజులకు చనిపోతాడనగా ఏ కేసులో జామీను యిచ్చినదీనాకు తెలియదు. జాన్ హత్య కేసులో అయివుంటుంది దేమో.

గ్రామములో తగాదాలు పెరిగి పోవు నేమోనని ఇతరులకు చెప్పలేదు.

ముంచుజబర్లు ఆరుగురు. వారు ఆరుగురు కోర్టులో ముద్దాయిలుగా వున్నారు.

అంతటితో విచారణ మే 24వ తేదికి వాయిదా పడింది.

—:o:—

## ఎస్. వి. ఆర్. జి. నరసింహారావు అభ్యర్థిత్వం

### కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు మద్దతు

విజయవాడ, మే 20 : కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గ సమావేశము గుడివాడలో శ్రీమల్లాది లక్ష్మణస్వామి అధ్యక్షతన జరిగింది. సమావేశమునకు రాష్ట్ర యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వాడేల్లి భాస్కరరావు కార్యదర్శులు, శ్రీయుతులు కోమరి సోమేశ్వరావు, శ్రీ వి. వి. కృష్ణారావు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఎస్. వి. ఆర్. జి. నరసింహారావు, నల్లూరి శేషరావు, గుడివాడ సర్వాణ కాంగ్రెసు - యువజన కాంగ్రెసు కార్యకర్తలు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మోచూరి వెంకటేశ్వరరావు కవుప్పులర్బ్ శ్రీయుతులు వి. వి. స్వామి, అబ్దుల్ షకీర్, చుట్టు ప్రక్కల గ్రామాల సర్పంచులు పాల్గొనారు.

కృష్ణాజిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గము నుండి ఎస్సీ కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేయుటకు శ్రీ ఎస్. వి. ఆర్. జి. నరసింహారావును నిర్ణయించినట్లు జిల్లా కాంగ్రెసు కార్యవర్గము తీసుకున్న నిర్ణయాన్ని పార్టి నుండి ఈ సమావేశము ఏకగ్రీవముగా తీర్మానించారు. గుడివాడ పట్టణములో విస్తారమైన కార్యక్రమము ప్రారంభించారు.

రాష్ట్ర యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వాడేల

# సి. ఎస్. ఐ. ఆర్. పనితీరుపై దర్యాప్తు

## సర్కార్ కమిటీ సిఫారసుల అమలుకు చర్యలు: లోక్‌సభలో ప్రధాని హామీ

న్యూఢిల్లీ, మే 20:

శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలి పని తీరుపై దర్యాప్తు జరిపిన సర్కార్ కమిటీ చేసిన సిఫారసులను పూర్తిగా అమలు జరుపగలమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న లోక్‌సభకు హామీ యిచ్చారు.

సర్కార్ కమిటీ నివేదికపై నిన్న లోక్‌సభలో నాలుగు గంటలపాటు చర్చ జరిగినతరువాత ప్రధానమంత్రి పై విధంగా హామీ యిచ్చారు. కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు కూడా పై విధంగా హామీ యిచ్చారు.

సర్కార్ కమిటీ నివేదిక తయారు కావడంలో ప్రభుత్వం నుంచి ఒత్తిడి జరిగినట్లు కొంత మంది సభ్యులు చేసిన ఆరోపణలు నిజం కాదని ప్రధానమంత్రి, కేంద్ర మంత్రి డాక్టర్ రావులు ఖండించారు.

శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలి (సి. ఎస్. ఐ. ఆర్) వంటి సంస్థలను విశిష్టత రహితంగా విమర్శించడం, దారుణంగా ఖండించడంపట్ల శ్రీమతి గాంధి విచారం వ్యక్తపరచారు.

భారతీయ శాస్త్రజ్ఞుల నైతిక బలాన్ని దెబ్బతీసేవిధంగా పార్లమెంటు సభ్యులు వంటి వ్యాఖ్యానాలు చేయరాదని ఆమె విజ్ఞప్తి చేశారు.

సర్కార్ కమిటీ సమర్పించిన మొదటి నివేదికపై చర్చ జరుగుతున్న సందర్భంలో ప్రధాన మంత్రి జోక్యం చేసుకుని మాట్లాడుతూ, సి. ఎస్. ఐ. ఆర్. ల వ్యవహారాలు సంతృప్తికరంగా లేవన్న విషయం ప్రభుత్వానికి ఇదివరకే తెలుసునని. అయినా ఆ సంస్థ కొన్ని గణనీయమైన ఫలితాలను, విజయాలను సాధించినదని, ఈ సంస్థ నిర్వహణ క్రింద గల కొన్ని లేబరేటరీలు గత 20 ఏళ్లలోపు అనేక ఉత్పత్తి పరిశోధనలకొనసాగించినవని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

సి. ఎస్. ఐ. ఆర్. వ్యవహారాలపై దర్యాప్తు జరుపుతున్న జస్టిస్ సర్కార్‌పట్ల ప్రభుత్వానికి గౌరవం కలదని, ఆయన నిష్పక్షికత పట్ల విశ్వాసం కలదని అందువల్ల ఆయన నివేదికను తయారు చేయడంలో ఏ దశలోను తాను ఆటంకం కలిగించలేదని ఆమె స్పష్టం చేశారు.

శ్రీ సర్కార్ గమనించినట్లుగా సి. ఎస్. ఐ. ఆర్. వ్యవహారాలపై మళ్లీ దర్యాప్తు జరిపించడానికి ప్రభుత్వం ఆమోదించదని అనేక ప్రశ్నలపై దర్యాప్తు జరపడానికి మరొక సంస్థను నియమించాలని సర్కార్ కమిటీయే సిఫార్సు చేసి వున్నదని ఈ సిఫారసును ప్రభుత్వం శీఘ్రంగా అమలు జరుప గలదని ప్రధాన మంత్రి చెప్పారు.

దేశంలోని యువ శాస్త్రజ్ఞుల సమస్యల గురించి ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని ఈ పరిస్థితి మన దేశంలోనే గాక బాగా అభివృద్ధి చెందిన దేశాలలో కూడా కలదని ఆమె అన్నారు.

## కెప్టెన్ నాగరాజు భార్య బిడ్డను హత్య చేసిన తీరు

హైదరాబాదు, మే 20:

జంటనగరాలలో పెద్ద సంచలనం కలిగించిన హత్యకేసులో పోలీసుదర్యాప్తు రికార్డులన్నీ కెప్టన్ నాగరాజు మృతితో ఇక శాశ్వతంగా మూలబడతాయి.

సిటీ పోలీసు నేర విభాగం వారు ఎంతో జాగరూకతతో కూపీ తీసి చివరకు నాగరాజును పట్టుకోగలిగారు.

ఆసలు దేనికు అతి పవిత్రంగా బయట పడింది. హుస్సేన్‌సాగర్ నుంచి ఒక స్త్రీ శవం తాలూకు కాలును, ఒక పూలకుక్క ఫ్రిజ్ పరి 15 న బయటకు లాగుకొని వచ్చింది. తరువాత బాకీ శవం కూడా ఇట్లాగే బయట పడింది. శరీరంనుంచి శిరస్సు వేరుపడిన ముక్కలను కలిపి ఇది ఒక స్త్రీ, ఒక బాలిక ఇవాంటి దారుణ హత్యకు గురియైనవారని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. హత్యగావింపబడిన స్త్రీ దంతాలు, ఆమె ధరించిన వస్త్రాలను బట్టి కొన్ని ఆధారాలు దొరికాయి. సర్వీసా మంగా దర్యాప్తు సాగించి చివరకు నాగరాజును పట్టుకొని ఆస్సాంనుంచి ఇక్కడికి తీసుకుని వచ్చారు. నాగరాజు అస్సాంలో సైనిక డాక్టర్‌గా ఉంటున్నారు.

పోలీసు అధికార్లను చూడగానే నాగరాజు కంగారు పడి ఏడ్వడం మొదలు పెట్టారు. ఆయన ప్రవర్తన కూడా విచిత్రంగా ఉంది. హైదరాబాదు వీధులకు వచ్చి పోలీసు కస్టడీలో ఉంటారు. దాని శిక్షను గురికాకుండా తప్పించుకునేందుకు ఆత్మహత్యకు పాల్పడి మేడ పైనుంచి క్రిందకు దూకారు. తీవ్రంగా గాయపడి, ఎన్నాళ్ళు ఆస్పత్రిలో దాపు బ్రతుకులమధ్య పూగినిలాడాడు.

కెప్టన్‌రాజు 1967 లో తిరియాన్‌ను కలుసుకున్నారు. అప్పుడు తిరియాన్ ఒక హోటల్‌లో పని చేస్తుండేది. ఆమె హైదరాబాద్‌లో హైదర్‌గూడా నివాసి. కెప్టన్‌రాజు తన స్నేహితుడిలో కలసి తరచు ఆమెను సందర్శిస్తూండేవాడు. తరువాత రాజు, ఆమె పూనాలో సివిల్ వివాహం ద్వారా భార్యాభర్తలయ్యారు. 1969 లో వారికి ఒక శిశువు జన్మించింది. హైదరాబాదులో సర్జరీయా జనరల్ ఆస్పత్రిలోనే ఆమె ప్రసవించింది.

ఆ తరువాత కొన్నాళ్లకు భార్య భర్తలమధ్య సంబంధాలు చెడిపోయాయి. ఉభయులూ బాగా పనిచేయడంవల్ల ఆయన ఎలాగైనా వదిలించుకోవాలని నిశ్చయించుకున్నారు. ఇది హైదరాబాదులోనే చెయ్యాలనుకున్నారు. ఫ్రిజ్‌లో

## ఏనాంపేటలో అగ్నిప్రమాదం

### 292 ఇండ్లు దగ్ధం: వృద్ధురాలి మృతి

హైదరాబాదు, మే 20 : పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏనాంపేట గ్రామంలో గత శనివారం నాడు జరిగిన అగ్ని ప్రమాదంలో 292 పూరి గుడిసెలు తగలబడిపోయినాయి. 90 ఏళ్ల వృద్ధురాలు మరణించింది. ఆస్తి నష్టం రూ 130000 మేరకు జరిగి ఉంటుందని అంచనా వేశారు.

—:o:—

## గుర్నాలింగ్‌పై అవినీతి ఆరోపణలు

పంజాబ్, మే 20 : మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్‌సింగ్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలలో ప్రాథమిక నేరం ఉన్నట్లు రుజువులు నట్లయితే ఆ ఆరోపణల గురించి దర్యాప్తు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించవచ్చునని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్‌సింగ్‌బాదల్ నిన్న ఇక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

శ్రీ గుర్నాంసింగ్‌పై ఆరోపణలు చేస్తూ ఇంకా మెమొరాండాలు వస్తున్నాయని, ప్రభుత్వం వాటిని పరిశీలిస్తున్నదని ఆయనచెప్పారు.

మొదటి వారంలో కెప్టెన్‌రాజు భార్యతోను, బిడ్డతోను రైలులో హైదరాబాదుకు బయలుదేరాడు. పోలీసులకు తెలిసిన సాక్ష్యాన్నిబట్టి రాత్రి, రైలు పెట్టెలోనే భార్యను గొంతునిసికి చంపాడు. తరువాత బిడ్డ ఏడ్పు ప్రారంభించగానే బిడ్డను కూడా గొంతు నిసికి చంపాడు. రాజవద్ద 6 అడుగుల పొడవు స్టెన్యాకిని చెందిన పెట్టె ఉన్నది. ఈ రెండు శవాలను ఆ పెట్టెలో పెట్టాడు. సికింద్రాబాదురైలు స్టేషన్‌లో బండి దిగి స్టేషన్ సమీపంలోనే ఒక హోటల్ గదిలో ఏదో మారుపేరులో బస చేశాడు. ఆ పెట్టెను కూడా హోటల్ గదిలోకి తెచ్చాడు. గదిలో తలుపులు బిగించి తనవద్ద ఉన్న శస్త్ర చికిత్స పరికరాలతో శరీరంలో వివిధ అవయవాలను కోసి వేరు వేరుగా చేశాడు. ఆ అన్నింటిని కడిగి, భార్య వీరలో ఆమె అవయవాలన్నింటిని మూట కట్టాడు. హుస్సేన్ సాగర్‌కు హోటల్‌కు అరడజను సార్లు తిరిగి, అవయవాలను చెరువులో వేరు వేరు చోట్ల వెళ్లాడుదురుగా వదిలేశాడు. ఈ పని ముగించాక రాజు మళ్లీ హోటల్‌లో ఉండి తరువాత కన్నీంచకుండా వెళ్లిపోయాడు. ఆ తరువాత బొంబాయి వెళ్లి అక్కడ ఒక లేడీ డాక్టరును వివాహమాడి సిట్లు తెలిసింది. ఆ పిమ్మట తన ఉద్యోగం ఛార్జీతీసుకొనడానికి అస్సాం వెళ్లాడు. తాత్కాలికంగా శ్రీమతి లిలియాన్ తండ్రికి ఆయన కుమార్తె మనుమరాలు బొంబాయినుంచి కన్పించకుండా పోయారని ఉత్తరం వ్రాశాడు.

## కొత్తకాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ పదవులకు ఎన్నికలు

### ఉపనాయకులుగా భండారీ, అబ్దుల్ ఖాన్‌ల ఏకగ్రీవ ఎన్నిక: మిగతా స్థానాలకు పోటీ

న్యూఢిల్లీ, మే 20: కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకులుగా లోక్‌సభనుంచి శ్రీ ఆర్. బి. భండారీ, రాజ్యసభనుంచి శ్రీ అబ్దుల్‌ఖాన్‌లు నిన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నిన్నంతా కూడా చురుకుగా జరిపిన కృషి మూలంగా ఈ ఏకగ్రీవ ఎన్నిక సాధ్యమయింది.

రాజ్యసభనుంచి పార్లమెంటరీ పార్టీలోని పదవులకు ఎనిమిది మంది సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీనితో రాజ్యసభనుంచి పార్టీ కోటా పూర్తి అయింది. పోతే లోక్‌సభలోని పార్టీ సభ్యులలో కూడా ఏకగ్రీవ ఎన్నికలు సాధించడానికి నాయకులు శతధా ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. ఒక్క ఉప నాయకుని పదవికి మాత్రమే ఏకగ్రీవ ఎన్నిక సాధ్యమయింది. ఈ పదవికి పోటీ చేస్తున్న మరి ఆర్గురు అభ్యర్థులు ఉపసంహరించుకున్నారు.

ఇప్పుడు కార్యదర్శి పదవులు రెండింటికి, ఒక కోశాధికారి పదవికి, కార్యవర్గంలోని 16 సభ్యత్వాలకు లోక్‌సభ సభ్యులనుంచి పోటీ వుంటుంది.

ఉపసంహరణల గడువు పూర్తి అయిన తరువాత కార్యదర్శి పదవికి పోటీ చేస్తున్నవారు అయిదుగురు తేలారు. వారు శ్రీయుతులు హోంకార్‌లాల్‌భార్గవా, భూటాసింగ్, సంతబక్స్ సింగ్, ఎల్. కె. సిన్హా, శంకరానంద్ (ఇప్పటి కార్యదర్శి).

కోశాధికారి పదవికి సేట్ అచల్‌సింగ్‌కు ఇప్పటి కోశాధికారి శ్రీ ఎస్. ఆర్. దామానీ మధ్య ముఖాముఖి పోటీ వుంటుంది.

కార్యవర్గంలోని ఆరు స్థానాలకు 26 మంది పోటీ చేస్తున్నారు. వారిలో సయ్యద్ అహ్మద్‌ఆగా, చంద్రికాప్రసాద్, మనీర్ అహ్మద్‌ఖాన్ ఎస్. ఆర్. అర్జున్, ఎస్. ఎస్. మిశ్రా, ఎ. కె. సేన్, సంత్‌బక్స్‌సింగ్, శ్రీమతి లక్ష్మీ థాంతమ్మ, చౌధురి రణదీర్‌సింగ్, రాష్ట్రధన్‌లు వున్నారు.

## నెల్లూరుజిల్లాలో 60 గ్రామాల్లో గ్రామ రక్షణదళాలు ఏర్పాటు

### నక్సలైటు దాడుల ప్రతిఘటనకు

నెల్లూరు, మే 20: నెల్లూరు జిల్లాలో నక్సలైట్ల దాడుల నుంచి గ్రామాలను రక్షించడానికి వివిధ తాలూకాలలోని 60 గ్రామాలలో గ్రామ స్వచ్ఛంద రక్షణ దళాలనుఏర్పాటు చేసినట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ నిన్నఇక్కడజరిపిన పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

ఈ వలంటీర్ దళాలలోని సభ్యులకు తగు శిక్షణ గరపడానికి ఆరుగురు డి. ఎస్. పి. లను నియమించినట్లు కూడా ఆయన చెప్పారు.

నెల్లూరు జిల్లాలో కొన్ని చోట్ల నక్సలైట్ల కార్యకలాపాలు ఇటీవలి మాసాలలో పెచ్చరిల్లాయి.

నెల్లూరు జిల్లాలో నక్సలైట్లు దాడుం నుండి గ్రామాల రక్షణకు గాను గ్రామ రక్షక వలంటీర్ల దళానికి శిక్షణ నిచ్చే పథకం ఈ నెల 20 వ తేదీ నుండి అమలు జరుపుతున్నట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ విజయరామారావు జిల్లాకలెక్టరు శ్రీ పీరభుషన్ నిన్న పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పారు.

వారు యింకా యిలా చెప్పారు: "నెల్లూరు జిల్లాలో గ్రామ రక్షక వలంటీర్ల దళాలకు శిక్షణ నిచ్చేందుకు మొదట 60 గ్రామాలు ఎంపిక చేయబడినవి. శిక్షణ కార్యక్రమం ఈ నెల 20వ తేదీనుండి ప్రారంభమవుతుంది.

నక్సలైట్లు దాడిచేసి గ్రామ రక్షణను అవసరమైన చోట నక్సలైట్ల దాడి ప్రతిఘటించేందుకు గ్రామ రక్షక వలంటీర్ల దళం ఉద్దేశించబడింది. ఈ దళంలో ప్రతి గ్రామానికి చెందిన దృఢకాయులైన వలంటీర్లు వుంటారు. గ్రామాలపై నక్సలైట్లు జరిపే దాడులను ప్రతిఘటించేందుకు, ఎదుర్కొనేందుకు అవలంబించే పద్ధతులను గ్రామస్థులకు ప్రదర్శనాత్మకంగా తెలియజేయడం జరుగుతుంది.

నక్సలైట్లు ఏదో ఒక సాకులో గ్రామాలను సందర్శిస్తుండవచ్చు. ఇలాంటి వారిని కనుగొని పట్టుకునేందుకు గ్రామస్థులకు కూడా శిక్షణ యివ్వబడుతుంది.

గ్రామరక్షక వలంటీర్ల దళం సభ్యులకు శిక్షణ యిచ్చేందుకు వివిధ జిల్లాల నుండి ఇన్‌స్ట్రక్టర్లు నెల్లూరుకు వచ్చారు. వీరు తమకు కేటాయించిన గ్రామాలకు వెళ్తున్నారు.

## సైదాబాద్ రామాలయం

### మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సందర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 20 : సైదాబాదు కాలనీలో శ్రీ సీతారామ దేవాలయమును రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి మొన్న సందర్శించారు. శ్రీ తిమ్మారెడ్డి సకుటుంబంగా స్వామివారికి అర్చనాదికం జరిపించారు.

దేవాలయ పునరుద్ధరణ సంఘం వారు మంత్రికి స్వాగతం చెప్పారు. విగ్రహం విశేషాలను మంత్రి బృందం వారికి వివరించారు.

దేవాలయ నిర్మాణం సాగుతున్న తీరును, మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ప్రశంసించారు సల్లకుంట సీతారామాంజనేయ భక్తసమాజం వారు నిన్న భజన చేశారు.

## కారు ప్రమాదం

### బందరుకు చెందిన ప్రముఖవైద్యుని మృతి

బందరు, మే 20 : స్థానిక ప్రముఖ డాక్టరు, తుర్లపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు (49) నిన్న ఉదయం పామర్రు సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో మరణించారు. అదే కారులో ప్రయాణం చేస్తున్న వీరి భార్య, పిల్లలు, తమ్ముడు గాయాలకు లోనయినారు. వీరంతా వివాహానికి వెళ్లి తిరిగి వస్తున్నారని, ఒక చెట్టుకు కారు ఢీకొనటం జరిగిందని తెలిసింది.

డాక్టరు సుబ్రహ్మణ్యేశ్వరరావు, పరుసగా 10 సంవత్సరాలు కృష్ణా జిల్లా మెడికల్ అసోసియేషన్ కార్యదర్శిగా, కొంత కాలం రోటరీక్లబ్ అధ్యక్షులుగా పని చేశారు. అంతా సామాజిక సాంఘిక కార్యక్రమాలకు వీరు సహాయపడేవారు. వైద్యశాస్త్రంలో వీరు కొన్నిపరిశోధనలుకూడా చేసి బహుమతులు పొందారు. (స్వ. వి)

—:o:—

## శిరోలవెన్ను రామకోటేశ్వరరావు కాలధర్మం

నరసరావుపేట, మే 20 : ప్రముఖ విద్యావేత్త, త్రివేణిపత్రిక సంపాదకులు శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారు నిన్న మధ్యాహ్నం 3 గంటలకు స్వర్గస్థులు కాలధర్మం చెందారు. మధ్యాహ్నం వరకు ఆయన జాగానే మాట్లాడారని, అస్మీరంగా ప్రాణాలు నిలిచాయని చెబుతున్నారు.

శ్రీ రామకోటేశ్వరరావుగారికి భార్య, దత్తత కుమారుడు ఉన్నారు. (స్వ. వి)

ఈ నెల 11 న విజయవాడలో రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ శ్రీ శ్రీనివాసరావుకు విడ్కోలు యిచ్చినప్పటి ఈ చిత్రంలో శ్రీ ఎ. వి. రాఘవరాజు, శ్రీ ఎస్. గోపాలన్, శ్రీ వి. సూర్యనారాయణలను కూడా చూడవచ్చు.

## సైలు తో ట్రక్కు ఢీ

### 29 మంది దుర్మరణం

పశ్చిమ రైల్వేలో సంఘటన

బొంబాయి, మే 20 : పశ్చిమ రైల్వేలోని బయాన్ గంగాపూర్ జంట రైలు మార్గాలు విభాగంలో హోండోస్ సిటీ, శ్రీమహావీర్‌జీ స్టేషన్ల మధ్య గల లెవెల్ క్రాసింగ్ వద్ద ఒక ట్రక్కు నిన్నరాత్రి నడుస్తున్న రైలును ఢీ కొనడంలో ట్రక్కులో ప్రయాణం చేస్తున్న పెండ్లి బృందంలోని వారిలో 28 మంది, లెవెల్ క్రాసింగ్ కాపలాదారుడుదుర్మరణం పాలయ్యారు.

ట్రక్కులో వున్న మిగతా 29 మంది గాయపడ్డారని, వారిని ఆసుపత్రిలో చేర్చారని ఇక్కడకు తెలియ వచ్చింది.

## పడగాడ్పులకు దేశంలో మొతం 439 మంది మృతి

న్యూఢిల్లీ, మే 20: దేశంలోని వివిధ ప్రాంతాలలో పడగాడ్పుల మూలంగా మృతిచెందిన వారి సంఖ్య 439 కి పెరిగింది

## దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు బ్రిటన్ యాత్ర

### జరుగుతుందని ప్రకటన

లండన్, మే 20: దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు బ్రిటన్ పర్యటన యథాతథంగానే జరుగుతుందని బ్రిటిష్ క్రికెట్ కౌన్సిల్ నిన్నరాత్రి ప్రకటించింది.

ఈ జట్టు పర్యటనను వ్యతిరేకిస్తూ గత కొద్ది మాసాలుగా తీవ్రమైన ఒత్తిడి వచ్చినప్పటికీ, క్రికెట్‌కౌన్సిల్ పై పేరకు నిర్ణయాన్ని తీసుకున్నది.

## నంబియార్‌పై ధర్యాప్తు పూర్తి

### ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మే 20: మాజీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్, మరి కొంతమంది ఉన్నతపోలీసుఅధికారులపై దర్యాప్తు పూర్తి అయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఇప్పుడు నేరారోపణ పత్రాన్ని తయారు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

అవినీతి ఆరోపణలపై సై అధికారులను రెండు సంవత్సరాల క్రితం సస్పెండ్ చేశారు.

## నాంఫెన్ పరిసరాల్లో కాల్పులు

నాంఫెన్, మే 20: కంబోడియన్ దళాలు రాజధానికి దక్షిణంగాగల టకియో రాష్ట్రంలో కమ్యూనిస్టు దళాలను ఏరివేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, నిన్న మొదటిసారిగా నాంఫెన్‌లో కాల్పులు వినవచ్చినవి.

నాంఫెన్‌కు 25 మైళ్ళ దూరంలో వున్న ట్రామ్‌బనాల్ ప్రాంతంలో శత్రువు దళాల కాల్పులు జరిగినట్లు సైనిక వర్గాలవారు చెప్పారు.

మొన్న అర్ధరాత్రి, నిన్న ఉదయం ఈ కాల్పులు వినవచ్చినవి.

### నవచైనా వార్తాసంస్థ ప్రకటన

హాంకాంగ్, మే 20: కమ్యూనిస్టు అనుకూలురైన గెరిల్లాలు రాజధాని నాంఫెన్‌ను ఆనిన వైపుల నుంచి చుట్టుముడుతున్నట్లు నవచైనా వార్తా సంస్థ నిన్న తెలిపింది.

న్యూఢిల్లీ, మే 20 : రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి స్విట్జర్లాండ్ ఫెడరల్ కౌన్సిల్ ఆహ్వానంపై జూన్ 11 నుంచి 13 వరకు స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తారని నిన్న ఇక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

## గవర్నమెంట్ ఆఫ్ మైసూరు

### పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ — టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు.డి., బళ్లారి డివిజన్, బళ్లారి వారిచే తమ ఆఫీసునందు ఆయా వర్గమునకు చెందిన రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి తేది 2—6—1970 సా. 4 గంటలవరకు సీల్డు టెండర్లు అందుకొనబడును. టెండర్లు అదే దినమున పిలిచిన యెడల సా. 4—30 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిచే తెరువబడును.

2. ఆయా పనికి యిదురుగా తెలుపబడిన మొత్తముతో [తిరుగు జమ రాదు] టెండరు డాకుమెంట్లకు దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, బళ్లారి వారికి తేది 25—5—70 నాడు లేక అంతకు ముందుగా చేరునట్లు దాఖలు చేయవలెను. డాకుమెంట్లు తేది 26—5—70 నుండి 29—5—70 వరకు [రెండు దినములు కలిసి] పని దినము లచ్చింటిలో పని వేళలలో మాత్రము జారీ చేయబడును.

3. పై పనికి టెండరు దాఖలు చేసిన మరియు పదరు పనికి టెండరు దాఖలు చేయదలచిన కంట్రాక్టరు / కంట్రాక్టర్లు, పై పనికి చెందిన యితర టెండరుతాను/తాము సొక్కులుగా సంతకం చేయరాదు. పై పనికి పాటించని యెడల టెండరు చేయబడిన కంట్రాక్టర్లు టెండరున్ను మరియు అతను సాక్షిగా సంతకము చేసిన టెండరు రెండున్నూ జి. ఓ. నెం. పి. డబ్ల్యు. డి. 110 జి ఎల్ తేది 5—2—64 ప్రకారము వెంటనే తొలిసివేయబడ గలవు.

4. రాయల్టీ పనులకు తేక లోపములకు అవసరమైన మినహాయింపులు యెప్పటికప్పుడు నిబంధనల ప్రకారము జేయబడును.

5. ఇంకా యేదైనా పై పనులకు సంబంధించిన వివరములు కావలసియున్నచో, వానిని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. డివిజన్, బళ్లారి వారి ఆఫీసునుండి పని దినములలో మరియు పని వేళలలో పొందవచ్చును.

6. టెండర్లు అంగీకరించే అధికారి, యే కారణములను తెలియజేయక, దాఖలైన టెండర్లలో దేనినిగాని లేక అన్నింటినిగాని యే టెండరునైనా పూర్తిగా లేక పాక్షికంగా నిరాకరించే అధికారము రిజర్వు చేసికొనియున్నారు.

7. టెండరు పెట్టదలచిన కంట్రాక్టరు, ఖాళీ టెండరు ఫారముల నన్నయితే దరఖాస్తు చేయునప్పుడు, సరిచూచుటకు వీలుగా, తన రిజిస్ట్రేషన్ నెంబరు, మరియు తరగతి తెలియజేయవలెను.

8. టెండరు పెడ్యూళ్ళు మరియు యితర డాకుమెంటు సిరాతోనే వ్రాసి పూర్తి చేయవలెను.

9. టెండర్లు డూప్లికేటులో దాఖలు చేయవలెను.

10. ఎత్తివేసుటకు డిపాజిటు చెల్లించవలసిన విధానమును పని దినములలో, పని వేళలలో డివిజనల్ ఆఫీసునందు అడిగి తెలుసుకొనవచ్చును.

పనుల వివరములు

| వరుస నం. | పని వివరము | టెండరు విలువ | ఇ.ఎం.డి. మొత్తం | టెండరు పెట్టుటకు ఇచ్చిన సమయం | టెండరు తెరువు తేదీ | పని పూర్తి చేయవలసిన కాలం | టెండరు దాఖలు చేయవలసిన తరగతి | టెండరు నమూనా నెం. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1. | హెచ్. హల్లి తాలూకా, హలవగలువందు హైస్కూలు భవనము నిర్మించుట | రు. 105500 | రు. 2640 | 10 నెలలు | 12 నెలలు | 1 వ ఏటి | III తరగతి ఆపైన | టెండరు నమూనా నెం. |
| 2. | బళ్లారిజిల్లా, హెచ్. హల్లి తాలూకా, అలినహల్లివద్ద కొత్త చెర్వు నిర్మించుట. | 347000 | 8680 | 10 నెలలు | 18 నెలలు | ,, | II తరగతి ఆపైన | |

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
పి. డబ్ల్యు. డి., బళ్లారి.


విశిష్టతను నమ్ముదలచుకొన్నచోట

పిరమిడ్

పోర్టులాండు సిమెంటు

వాడడానికి మూడుముఖ్యకారణాలు

అతి శీఘ్రత చివరకు అతి బలిష్టత:
పిరమిడ్ పోర్టులాండ్ సిమెంటు ఉత్కృష్టమైన బలిష్టతగల సిమెంటు అందుచేత—గది చాలా పొదుపైనది. అతి తక్కువగానే మీరు ఉపయోగించవలసివుంటుంది, ఎందుకంటే ISI వారు నిర్దేశించిన 3 మరియు 7 రోజులతో దీనికి అత్యధికం రెండింతల అడగించుకొనే ఒత్తిడి శక్తి కలిగివుంటుంది.

అతి శీఘ్రంగా చప్రిడుల విడుదల:
పిరమిడ్ యొక్క అతి శీఘ్రపు బలిష్టతవల్ల పట్టరింగులను అతి త్వరగా తీసివేయవచ్చు. అంతేగాక నిర్మాణపు కాలవ్యవధి బాగా కలసివస్తుంది. ప్రిఫాబ్ కాంక్రీటు పనులకు ఆదర్శమైనది.

దృఢత్వంలో దీన్ని మించినది లేదు:
మెగ్నీషియం అతి తక్కువగా వుండడం, తయారీలో రసాయనిక నియంత్రణ, కిల్నులో బాగా కాల్చబడటంచేత పిరమిడ్‌కు విశిష్టమైన దృఢత్వం వుంటుంది. పిరమిడ్ వాడితే పిర్పడే పీటలు పగుళ్లకు ఏం భయంలేదు.

PC-5809

పిరమిడ్ అంతర్నిర్మితమైన బలిష్టతకు మరియు అధికమైన పొదుపుకు పోర్టులాండ్ సిమెంటు

తయారుచేయువారు:
పాణ్యం సిమెంట్స్ & మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సిమెంటు నగరు P.O. బుగ్గనిపల్లి R.S., కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్

ఉచితమైన సాంకేతిక సలహాకు దయతో మాకు వ్రాయండి:
సిమెంట్ సర్వీస్ బ్యూరో "ది గ్రోవ్" శేషాంపేట మద్రాసు 18


ఉత్తరాదిలో పడగాడ్పులు

## విదర్భ ప్రాంతంలో 123 మంది మృతి

నాగపూర్, మే 20: మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో వీస్తున్న పడగాడ్పుల మూలంగా గత ఆరు రోజులలో దాదాపు 123 మంది మరణించారు. వీరిలో అధిక సంఖ్యాకులు 8—11 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలని తెలిసింది.

ఒక్క నాగపూర్‌లోనే 66 మంది మరణించారు. ఉమ్రేడ్‌లో 30 మంది, గోండియా, కమలేశ్వరి, అమరావతి పట్టణాలలో ఇద్దరిని వారు మృతి చెందారు.

దాదాపు 600 మందిని పడగాడ్పు తగిలి ఫలితంగా ఆసుపత్రులలో చేర్చారు. 300 మందిని ఇంటి ప్రత్యేక వార్డులలో వుంచి చికిత్స చేస్తున్నారు.

విదర్భలోని అన్ని పట్టణాలలో దాదాపు 113 లేక 114 డిగ్రీల ఉష్ణోగ్రతలున్నవి.

భండారా జిల్లాలో తిరోడా, అమగాన్‌లో మరి 35 మంది మరణించినట్లు తెలుసుకోబడిన వార్తలవల్ల తెలుస్తోంది.

### మధ్యప్రదేశ్‌లో 32 మంది మృతి

భోపాల్, మే 20: పశ్చిమ, గ్వాలియర్ ప్రాంతాలలో పడగాడ్పుల వల్ల మరి ఎనిమిది మంది మృతి చెందడంతో మధ్యప్రదేశ్‌లో పడగాడ్పులకు ఇంతవరకు మరణించిన వారి సంఖ్య 32 కి చేరింది. మహారాష్ట్ర సరిహద్దులోని బాలాఘాట్ జిల్లా విరళపురిలో ఒక పిల్లవాడు, ఒక శిశువు సహా ఆర్గురు మరణించారు. అక్కడ మొన్న 110 డిగ్రీల ఉష్ణోగ్రత వున్నది.

రాయ్‌పూర్‌లో 18 మంది మరణించారు. చాలా చోట్ల మంచినీటి మంటి ఎద్దడి ఏర్పడింది.

### యు. పి. లో

లక్నో, మే 20: మొదటినుంచి తూర్పు గాలి వీయడారంభించడంలో యు. పి. లోని మధ్య, తూర్పు ప్రాంతాలలో పడగాలి ఉధృతం గణనీయంగా తగ్గింది. లక్నోలో ఉష్ణోగ్రత బాగా పడిపోయింది.

అయితే రాష్ట్రంలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాలలో పడగాడ్పులు ఇంకా అధికంగానే వున్నాయి. బాందా, ఆగ్రాలలో 47 డిగ్రీల (సెంటీగ్రేడు) ఉష్ణోగ్రత వున్నది.

రాష్ట్రంలో ఇంతవరకు 67 మంది తీవ్ర పడగాడ్పుల వల్ల మరణించారు.

బాస్తీ జిల్లాలో పడగాడ్పు తగిలి 700 మందికి వివిధ ఆసుపత్రులలో చికిత్స చేస్తున్నారు.

ఆగ్రాలోని ఆసుపత్రులలో సుమారు 200 మంది మూలంగా దాదాపుగా చోటేలేదు అని తెలిసింది.

## కారు ప్రమాదం

### బందరుకు చెందిన ప్రముఖవైద్యుని మృతి

బందరు, మే 20 : స్థానిక ప్రముఖ డాక్టరు, తుర్లపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు (49) నిన్న ఉదయం పామర్రు సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో మరణించారు. అదే కారులో ప్రయాణం చేస్తున్న వీరి భార్య, పిల్లలు, తమ్ముడు గాయాలకు లోనయినారు. వీరంతా వివాహానికి వెళ్లి తిరిగి వస్తున్నారని, ఒక చెట్టుకు కారు ఢీకొనటం జరిగిందని తెలిసింది.

డాక్టరు సుబ్రహ్మణ్యేశ్వరరావు, పరుసగ

## ంటుల పంచాంగం

సాధారణనామ సం. వైశాఖ శు. పూర్ణిమ
1970 సం. మే 21 గురువారం
రు. పూర్ణిమ : వ. 9.07, అమావాస్య : 3.04 వర్జ్యం : ఉ. 7.54 దలు 9.26 వరకు.
1970 సం. మే 22 శుక్రవారం
క్ర. బహుళ పాడ్యమి : ఉ. 7.15, రుకు : రా. 5.03, జ్యేష్ట : రా. 1.41 ్యం : ఉ. 8.21 మొదలు 9.51 కు

## ఆంధ్రపత్రిక

లేయువి యొనరించిన
రు యుధిష్ఠిరుము తన మనంబునకగు దా
రులకు నవి పేర లకునికి
రాయణము పరమ ధర్మవధువుల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ విభారణనామ సం. వైశాఖ శు. పూర్ణిమ
గురువారం

## రాయలసీమలో అభివృద్ధి వృష్టి

—:o:—

రాయలసీమ ప్లానింగ్ అభివృద్ధిమండలి ఇటీవల హైదరాబాదులో సమావేశమై ఆ రాయలసీమ జిల్లాల ప్రత్యేక అభివృద్ధికిగాను కేటాయించిరు 4 కోట్ల మొత్తం తాలూకు కేటాయింపులనుగురించి చర్చించింది. అంతేగాక భారత ప్రభుత్వంవారు సంకల్పించిన నాణ్యత కార్యక్రమాల తాలూకు పథకాలను గురించి కూడా చర్చించింది.

ప్రణాళిక క్రింద మామూలుగా అమలు జరిగే కార్యక్రమాలకు, ఈ నాలుగు కోట్ల రూపాయల కార్యక్రమాలకు సంబంధం లేదు. ఇవి ప్రత్యేక కార్యక్రమాలు. ఈ కార్యక్రమాల క్రింద రాయలసీమలో అభివృద్ధిని సాధించడానికి ముందు జరుగవలసిన పనుల కొరకు, అనగా సర్వేమాదాలకాదిలను ప్రోగు చేయడం కోసం 19 లక్షల రూపాయలు ఖర్చు చేస్తారు. ఈ డబ్బుతో అవసరమైన సర్వేలు మొదలైనవి జరిపించబడుతాయి. రాయలసీమలో ఇటువంటి పనులు ఇంతకాలంగా జరుపబడకపోవడంవల్ల, ఆ జిల్లాలలో అభివృద్ధి కృషి తాడు లేని బొంగరంలాగా తిరుగుతూ వచ్చింది. మూడు ప్రణాళికలు అమలు జరిగినా అభివృద్ధిలో ఈ రకమైన "అరాచకం" ఉన్నదంటే, ఎవరికైనా ఆశ్చర్యం వేయడమే గాక, మన అభివృద్ధి గుడ్డివాని రాయి పద్ధతిలో సాగుతున్నదనిగూడ అనిపిస్తోంది

ఇప్పటికైనా శాస్త్రబద్ధంగా పనులు జరిపించడానికి పూనిక వహించబడటం సంతోషించవలసిన విషయమే ఈ కృషి మాత్రంతో రాయలసీమ అభివృద్ధి సమస్యలు ఒక పద్ధతిలోనికి వచ్చి, నిజమైన అభివృద్ధికి ఒక పునాది అంటూ ఏడుతుంది

ఈ ప్రత్యేక కేటాయింపు క్రింద చేబట్టబడుతున్న కార్యక్రమాలలో గ్రామీణ విద్యుద్దీకరణం గ్రామీణ నిర్మాణ కార్యక్రమాలు, బలహీన వర్గాల అభివృద్ధికి కార్యక్రమాలుజన్నాయి ఈ బలహీన వర్గాల విషయం రాయలసీమ అభివృద్ధి మండలి ప్రత్యేకతను చూపిస్తూ పనులకు సంబంధించిన కార్యక్రమాలకు గాను 20 లక్షల రూపాయలు కేటాయించింది

ఈ కార క్రమాలన్నీ ఉన్నంతలో బాగానే ఉన్నాయి. అయితే వీనిలో కొత్తగాని, ఎవరూ అనుకోనివి గాని ఏమీ లేవు పైగా ప్రణాళికా కార్యక్రమాలు కూడా చాలా వరకు దీనికి సంబంధించినవే అయి కూడా ఉంటాయి అందువల్లనే రాయలసీమ జిల్లాల ప్రత్యేక సమస్యలను గురించి ఇచ్చట ఆలోచించవలసిన అవసరం కనిపిస్తున్నది. ఆ పని అంతగా జరుగుతున్నట్లు కనిపించడం లేదు.

పైగా ఇప్పుడు రాయలసీమ జిల్లాలలో నాల్గవ ప్రణాళికా కాలంలో జిల్లా ఒకటికి 60 లక్షల రూపాయల చొప్పున ఖర్చు పెట్టడం జరుగుతుందని ఢోంకీలో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఆ మొత్తం ఈ కార్యక్రమాలకు సంబంధించిందో, లేక వేరైనదో తెలియడం లేదు. పైగా ఈ 60 లక్షల చొప్పున ఖర్చు ఏ యే కార్యక్రమాలమీద సాగింపబడుతుందో కూడా విశదం కావడం లేదు. ఆ సభలోనే చిన్న రైతు అ పరిస్థితులను మెరుగుపరచేందుకు వేసిన వేయబడుతున్న కార్యక్రమాలను గురించి కూడా ఆర్థిక మంత్రి వివరించారు. ఆ కార్యక్రమాలు ఎందులో భాగాలుగా అమలు జరిపేది తెలియడం లేదు. ఇవి రాష్ట్ర నాల్గవ ప్రణాళికలో అంశాలూ కావచ్చు, లేదా ప్రత్యేక కార్యక్రమాలలోని అంశాలూ కావచ్చు.

ఈ విషయాలన్నీ విశదంగా తెలిసినప్పుడు ప్రజలకు తాము పొందబోయే అభివృద్ధి భాగ్య స్వరూపం – గందరగోళంగా గాక విశదంగా కళ్ళకు కట్టినట్లు తెలుస్తుంది. పైగా అభివృద్ధి పనుల్లో ఒక సమన్వయం, ఒక శాస్త్రీకట్టు ఆలోచన ఉన్నట్లు కూడా అప్పుడే ఏర్పడుతుంది.

అభివృద్ధి విషయంలో సంయోజనం, భావంలోను చేతలోను మాటలోను కూడా చాలా ముఖ్యం. అది లేని పక్షంలో ప్రణాళికా పద్ధతి అభివృద్ధికి సార్థకత లేకుండా పోతుంది సమస్యలు విశదమై మనుసు ముందుకు రావడం కాని, ప్రాధాన్యతలు కుదరడం కాని జరగదు ఇప్పుడు రాయలసీమ ప్రాంతాల నుంచి వస్తున్న వార్తలను బట్టిమాత్రం అచ్చట చాలా ప్రాంతాలలో మంచి నీటికి కటకట ఏర్పడి పోతున్నట్లు తెలుస్తున్నది. ఇది అతి ప్రాధాన్యమైన విషయం, ఇప్పుడు రాయలసీమ అభివృద్ధిని గురించి ఎన్నిరకాలుగా ఆలోచించినా, ముందు ఈ సమస్యను పరిష్కరించాలని అనిపిస్తుంది అటు రాయలసీమ ప్లానింగ్ అభివృద్ధి మండలి వారు, ఇటు ప్రభుత్వమూగూడా ఈ విషయాన్ని గురించి గట్టిగా ఆలోచించవలసి ఉంది. ఎందుచేతనంటే, ఇది ఆ జిల్లాలలో ఎప్పుడో వచ్చే సమస్య కాదు నిత్య సమస్యగా ఉంటున్నది. కాబట్టి ఈ సమస్యకు ప్రాధాన్యతను ఇచ్చి, ముందు కొన్ని పనులు జరిపించగలిగితే, పజలు నిజంగా అభివృద్ధి అన్నది తెలుగడవల దగ్గరకు వచ్చినట్లే భావించగలరు.

# ఎరువులకుంభకోణంపై వెంటనే సి.బి.ఐ. దర్యాప్తు జరిపించాలి

## ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ (సంస్థ) కార్యవర్గం హెచ్చరిక : నక్సలైట్ల బెడదపట్ల ప్రభుత్వ ధోరణిపై తీవ్ర విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) తిరుపతి మే 20 :

ఎరువుల కుంభకోణం గురించి కేంద్ర దర్యాప్తుసంస్థ సి. బి ఐ వెంటనే దర్యాప్తు ప్రారంభించాలని ఇందులో కేంద్రం డబ్బు కైంకర్యంయినా, ఇదేదో ఒక రాష్ట్రం మంత్రికి సంబంధించిన వ్యవహారమని రాష్ట్రప్రభుత్వానికి నివేదించడంలో అర్థం లేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ (సంస్థ) కార్యవర్గం నిన్న ఇక్కడి సమావేశమై ఒక తీర్మానం చేసింది.

పార్లమెంటు, శాసనసభ ఈ వ్యవహారంలో సి. బి. ఐ. జరిపించాలని కోరిన తరువాత కూడా సి. బి. ఐ. దర్యాప్తు ప్రారంభం కాకపోవడం విచారకరమని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ (సంస్థ) కార్యవర్గ సమావేశం నిన్న సాయంత్రం తిరుపతిలో అ. భ. కాంగ్రెస్ (సంస్థ) కార్యవర్గ సభ్యుడు శ్రీ నీలం సంజీవరెడ్డి సమక్షంలో జరిగింది. అ. భ. కాంగ్రెస్(సంస్థ) సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వెండేకంటి వెంకటసుబ్బయ్యకూడా పాల్గొన్నారు. కార్యవర్గం సభ్యులు 35 మంది లోను 24 మంది హాజరైనారు.

కార్యవర్గ సమావేశానంతరం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య తీర్మానాలను పత్రికలకు విడుదల చేశారు. నక్సలైట్ల అడ్డాలవల్ల, పత్రికలహోలవల్ల దేశంలో ఏర్పడిన పరిస్థితిపట్ల కార్యవర్గం ఆందోళన వెలిబుచ్చింది. నక్సలైట్ ఉద్యమం దేశ స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్యానికి రాజకీయంగా ఒక సవాలు. నక్సలైట్‌లు తమ మార్గం చైనా మార్గమేనని, తమకు మార్గదర్శకుడు మావోయేనని భారత ప్రభుత్వాన్ని కూల్చడమే తమ ఉద్దేశమని బహిరంగంగానే ప్రకటించారు. దురదృష్టవశాత్తు కేంద్ర ప్రభుత్వం తన అధికారం నిలుపుకోవడం కోసం కమ్యూనిస్టు శక్తులపై ఆధారపడుతున్నందువలన, ఈ నక్సలైట్ బెడదను ఏదో శాంతి భద్రతల సమస్యగా పరిగణిస్తున్నది. ఇది శుద్ధతప్పు. ప్రజాస్వామ్య శక్తులపై ఆధారపడే బదులు, పార్లమెంటులో కమ్యూనిస్టుల వోట్లకోసం, అస్థిరమైన రాజకీయ వ్యవస్థను నిలబెట్టుకోవాలని ప్రభుత్వం చేస్తున్నది. దేశంలో ప్రజాస్వామ్య శక్తులన్నీ ఈ సమస్యపై మన్నికయినై, నక్సలైట్ల బెడద నివారించే దారులు ప్రభుత్వంచేసందుకు అవసరమైన చట్టాల్లా రక్షణ దళాలను ఏర్పాటు చేయాలి అని ఈ తీర్మానంలో స్పష్టం చేశారు.

విద్యుచ్ఛక్తి రేట్లలో 30 శాతం పెంచాలని ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని ఈ పెంపుదలవల్ల దెబ్బతినేది వ్యవసాయదారులేనని మరొక తీర్మానంలో కార్యవర్గం హెచ్చరించింది. మెట్ట ప్రాంతాలకు కేంద్రం ఎక్కువడబ్బు కేటాయించాలని వ్యవసాయ సంపదపై పన్ను భూస్వామ్య సంస్కరణలకు విరుద్ధం కాబట్టి ఆ పన్నును మానుకోవాలని, శాసన సభలో ప్రభుత్వం యిచ్చిన హామీ మేరకు మునిసిపాలిటీలో ఇళ్ళపన్ను ఆస్తిపన్ను వాటి విలువ ఆధారంగా విధించాలన్న ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని కార్యవర్గం కోరింది.

తుఫాన్ నష్టం పంటిలో లోపాలు జరిగి డబ్బు దుర్వినియోగం అయినందుకు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తుఫాన్ బాధితులకు వెంటనే సహాయం అంద జేయాలని కోరింది. జీతాల బకాయిలను వెంటనే చెల్లించాలని హెచ్చరించింది.

కృష్ణాజిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గం నుంచి శ్రీ వి. ఆర్. జి. కె. నరసింహారావును గుంటూరుకు కొండ సుబ్బారెడ్డిని శాసనమండలికి అభ్యర్థులుగా నిర్ణయించింది. నెల్లూరు జిల్లా అభ్యర్థి విషయంలో నిర్ణయాధికారం ఆ జిల్లా కాంగ్రెస్‌కు వదలి వేశారు. చిత్తూరు–నెల్లూరు జిల్లాలలో పట్టభద్రుల నియోజకవర్గానికి శ్రీ టి. సి. రంగారెడ్డిని అభ్యర్థిగా నిర్ణయించారు. అనంతపూర్, కర్నూలు, కడప జిల్లాలకు డి. ఎస్. పి. రెడ్డి(జ. సం.)ని బలపర్చాలని నిర్ణయించారు సభ్యత్వం చేర్పించడానికి జూన్ 15 వరకు గడువునిచ్చి కార్యవర్గం నిర్ణయించింది. పార్టీకి నిధులు సేకరించ విజ్ఞప్తి చేస్తూ, కోటాలు నిర్ణయించింది.

పంచాయితీ ఎన్నికలు అయిన తరువాత శ్రీ నీలం సంజీవరెడ్డి రాష్ట్రంలో పర్యటిస్తారు.

కార్యవర్గం శాసనసభ సభ్యులను ఎ. ఐ. సి. సి.కి నామినేట్ చేసింది. శ్రీయుతులు ఆందోవిరెడ్డి, డి. ఎస్. రాజు, బలరామరాజు, కె. డి. మల్లికార్జునుడు, సి. దాస్, టి. సి. నాగిరెడ్డి, పండా నారాయణప్ప, మిన్నుల సూర్యనారాయణ, బి. అంజనప్ప, శ్రీమతి శశోదారెడ్డి (ఈ అందరూ పార్లమెంటు సభ్యులు) గార పాటి చినకనకయ్య, శీర్ల బ్రహ్మయ్య, డా: టి. వి. ఎస్. చలపతిరావు, డి. రామకృష్ణారెడ్డి, వి. సి. కేశవరావు, ఎ. బలరామరెడ్డి, డా: టి. వి. ఎస్. చలపతిరావు అధ్యక్షులుగా శీలేరు శ్రీనివాసరావు, ఎ. చౌదరి గారలు ఉపాధ్యక్షులుగా, పసుపులేటి ప్రకాశరావు, ఎస్. చినకనకరావు ప్రధాన కార్యదర్శులుగా, నల్లికార్జునశర్మ సంయుక్త కార్యదర్శిగా విజయవాడ పట్టణ కాంగ్రెస్ పునర్నిర్మాణం చేశారు.

మతకలహాల విషయమై కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో అరుదైనచోట్ల పెద్ద ఎత్తున రెండుసార్లు దేశంలో మతకలహాలు చెలరేగడం ఆశ్చర్య కరంగా ఉన్నదని, పెజా రిటీవర్గాన్ని ఖండించేటప్పుడు మైనారిటీ వర్గాన్ని కూడా గర్హించడం కూడా అవసరమని, అలా కాక ఒకరిపైకి ఒకర్ని ఉసికొల్పడం ద్వారా సమస్య పరిష్కారం కాదని ఈ మతకలహాల విషయంలో కఠిన చర్య తీసుకోవాలని హెచ్చరించింది.

## శ్రీ నిజలింగప్ప పదవీబాధ్యతలు సక్రమంగా నిర్వహించ లేదు

### ఎన్నికల గుర్తుపై వివాదం సందర్భంలో శ్రీ శంకర్ దయాళ్ శర్మ సాక్ష్యం

న్యూఢిల్లీ, మే 20 : లధ్యక్షుడు సక్రమంగా వ్యవహరించడం లేదన్న అభిప్రాయంతో గత సంవత్సరం నవంబరు ఒకటవ తేదీన అవిభక్త కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా తన ఆదేశంలో ఉన్న పత్రాలను శ్రీ నిజలింగప్పకు అందజేయలేదని కొత్త కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర్‌దయాల్‌శర్మ విస్న ఇక్కడ ఎన్నికల చిహ్నంపై కేసు సందర్భంగా సాక్ష్యం ఇస్తూ పేర్కొన్నారు.

గత నవంబర్ 1వ తేదీన అవిభక్త కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసిన శ్రీ శర్మ ఎన్నికల ప్రధానాధికారి శ్రీ సేన్‌వర్మ ముందు సాక్ష్యమిచ్చారు.

శ్రీ నిజలింగప్ప కొందరు కార్యవర్గ సభ్యులపై నియమావళికి విరుద్ధమైన చర్యలు కొన్ని తీసుకున్న కారణంగా ఆయన సక్రమంగా నిర్వహించడం లేదన్న అభిప్రాయానికి తాను వచ్చనని శ్రీ శంకర్‌దయాల్‌శర్మ సంస్థా కాంగ్రెసు తరపు న్యాయవాది కె. సి. శర్మ చేసిన క్రాస్‌పరీక్ష సందర్భంగా చెప్పారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్‌అలీకూడా సక్రమంగా వ్యవహరించడంలేదని తన అభిప్రాయమని శ్రీ శర్మ అన్నారు.

మరొక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.డి. మిశ్రాను గురించి ప్రశ్నించగా, ఆయనకు తగిన అధికారాలు లేవని సాక్షి చెప్పారు.

సకాలంలో సక్రమమైన అధికారికి అప్పగించడానికి వీలుగా తనవద్ద ఆ పత్రాలు ఉండడం భావ్యమని తాను భావించినందున, వాటిని తన వద్ద ఉంచుకున్నానని ఆయన అన్నారు.

న్యాయవాది: శ్రీయుతులు నిజలింగప్ప, సాదిక్ అలీ, ఎస్.డి. శర్మ, వెంకటసుబ్బయ్య సక్రమమైన కాంగ్రెసు అధికారులు కారని మీరు భావించారా ?

సాక్షి : అవును వారిలో కొందరికి సక్రమమైన అధికారం లేదు. మరికొందరు సక్రమంగా వ్యవహరించడంలేదు.

తన అదేశంలో గల పత్రాలను అప్పజెప్పే విషయమై శ్రీ డి.పి. మిశ్రా శ్రీమతి దివంగత శర్మ మరి పెక్కుమంది ఎ.ఐ.సి.సి. సభ్యులతో తాను చర్చించానని సాక్షి చెప్పారు.

కొందరు సక్రమంగా వ్యవహరించడం లేదన్న తన అభిప్రాయంలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్, శ్రీ కె.కె. షా, శ్రీ దినేష్‌సింగ్, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్‌కూడా ఏకీభవించారని శ్రీ శర్మ అన్నారు.

తన వద్దనున్న పత్రాలను స్వాధీనం చేయవలసిందిగా తనను ఎవరూ కోరలేదని, దరిమిలా ఈ పత్రాలు వారికి స్వాధీనం చేయడం అవసరమనికూడా తాను అనుకోలేదని ఆయన చెప్పారు.

న్యాయవాది : మీ వద్ద పత్రాలేవీ లేవు. ఆందుచేత మిమ్మల్ని కోరే ప్రశ్న లేదేమో.

సాక్షి : పత్రాలు నా దగ్గర ఉన్నాయి. రెండవ సూచన విషయమై నేనేమీ చెప్పవలసింది లేదు.

కాంగ్రెసు సంస్థ ఎన్నికలు రోగడ వాయిదా పడడం జరిగింది, పార్టీ అధ్యక్షుల పదవీకాలం పొడిగించబడిందా? అని న్యాయవాది ప్రశ్నించారు.

1941లో మౌలానా అబ్దుల్ కలాంఆజాద్, 1956లో ఎస్. దేబర్, 1965లో కామరాజ్ పదవీకాలం పొడిగించ బడిందని సాక్షి ధృవపరిచారు.

ఏరి పదవీకాలాన్ని ఎవరు పొడిగించారు, కార్యవర్గం పొడిగించిందా ? అన్న ప్రశ్నలకు "తనకు తెలియదని" సాక్షి సమాధానమిచ్చారు.

1962లో చైనా దురాక్రమణ, 1965లో పాకిస్తాన్ దురాక్రమణ సమయంలో పార్టీ ఎన్నికలు నాయిదాపడినట్లుకూడా సాక్షి ధృవపరిచారు.

న్యాయవాది:1969ఏప్రిల్‌లోమీరుకార్యవర్గ సభ్యులుగా ఉన్నారు. సంస్థ ఎన్నికలు ఏందాకా పాటు వాయిదా వేయాలని కార్యవర్గం ఎలాంటి పరిస్థితులలో నిర్ణయం తీసుకున్నదో మీరు చెప్పగలరా ?

సాక్షి:– ఈ విషయమై కార్యవర్గంలో పెద్ద చర్చ జరుగలేదు. ఆ సూచన చేయబడి ఆమోదించబడింది.

న్యాయవాది : ఈ సూచనలు అంతా ఆమోదించారా ?

సాక్షి : నేను ఆమోదించాను. ఇతరుల విషయం నేను చెప్పలేను.

—:o:—

## కృష్ణాజిల్లా అడవిభూమి పేదలకు పంచాలని తీర్మానం

విజయవాడ, మే 20: కృష్ణాజిల్లాలో యింతవరకు రిజర్వు అడవి భూమిగా పరిగణిస్తున్న 36 వేల ఎకరాల భూమిని యిప్పుడు అడవి విభాగం నుండి విడగొట్టాడానికి నిర్ణయించారు.

ఈ భూమి భూమిలేని పేదలకుగాని పారిశ్రామిక అవసరాలకు గాని వినియోగించబడుతుంది.

గత రెండు దశాబ్దాలుగా అడవి పెరగని భూములను నిర్ధారణ చేసి ఆ భూములను ఉత్పత్తి అవసరాలకు వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ జి. కుమార స్వామిరెడ్డి, గుంటూరులోని అడవిశాఖ కన్సర్వేటరు శ్రీ ఎం. ఎస్. ఖాన్, పశ్చిమ జిల్లా అటవీశాఖాధికారి కృష్ణాజిల్లాలోని బందరు దివి, నూజివీడు, జగ్గయ్యపేట తాలూకాలోని అడవి భూములను పరిశీలించి 36 వేల ఎకరాలను అడవినుండి విడగొట్టాల్సిందిగా సిఫార్సు చేశారు. ఇప్పుడు యీ భూమిని భూమిలేనివారికి మంజూరు చేయటానికి వీలవుతుంది.

—:o:—

## ఏలూరు కాలువలో గుర్తుపట్టని శవం

విజయవాడ, మే 20: 17వ తేదీన ఇక్కడ ఏలూరు కాలువ లాకుల వద్ద కనిపించిన గుర్తుపట్టని పురుష శవం ఎవరైనది, ఎక్కడివారైనది ఇంతవరకు తేలలేదు.

ఆ రోజు సాయంత్రమే పోలీసు అధికారులు శవాన్ని బయటకు తీయించి శవపంచాయితీ కోసం ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు. కాని అప్పటికే శరీరం అంతా ప్రతి అవయవము కుళ్ళిపోయింది. అందువల్ల, ఫలానా కారణం వల్ల మరణం సంభవించిందని తేల్చటానికి వీలు లేకపోయింది.

శవాన్ని తీసిన తర్వాత దాన్ని గుర్తు పట్టినవారుకాని, మరణవార్త వార్తాపత్రికలలో ప్రచురియబడి, శవపరీక్ష జరిగిన తర్వాత "శవాన్ని మాకివ్వండి – దహనక్రియలు చేసుకుంటాం మా తాలూకువారిదే శవం;; అని అడిగిన వారుకాని ఎవరూ లేరు.

అందువల్ల చనిపోయిన వ్యక్తి ఈ పట్టణం వాస్తవ్యుడు కాదని చెప్పవచ్చు. అయితే ఎక్కడివాడో ఏమో ? మరణం ఎలా సంభవించిందో దురూహ్యంగా ఉంది. ప్రమాదమా ! ఆత్మహత్యా ! హత్యా ? ఏదీ అంతుపట్టకుండా ఉంది.

ప్రమాదంలాని ఆత్మహత్యకాని అనుకోటానికి ఆస్కారం కనిపించటం లేదు. కాలువలు నూసి ఉన్నాయి కదా! నీటి ప్రవాహం లేదు. ఏలూరు కాలువ లాకుల క్రింద మురుగు నీరైనా మూయు నాలుగు అడుగులకంటే లేదు. తండువల్ల కాలుజారి ప్రమాదంవల్ల పడిపోయాడని చెప్పడానికి ఆస్కారం కనిపించ లేదు.

ఆత్మహత్య చేసుకుందామంటే కృష్ణాలో దూకినా కాలువలు మూసివేయటంవల్ల లాకులవరకు కొట్టుకు వచ్చే అవకాశం లేదు.

అందువల్ల ఇది నిమ్నేనా హత్య సందర్భమేమో అని అనుమానానికి అవకాశం ఏర్పడుతోంది. వైద్యుల అభిప్రాయంకూడా అదే అనేదానే, బలపరుస్తోంది. శవం శరీరం అంతా కుళ్ళిపోయినా, చేతి గోళ్ళు, వెంట్రుకల దృఢంగానే ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. అందువల్ల మరణం సంభవించి వారం రోజులు అయి ఉండాలని వారు అభిప్రాయపడుతున్నారు.

అందువల్ల ఎక్కడో హత్య చేసి అయిదారు రోజుల ఆనంతరం ఇక్కడ కాలువలో పడేసి ఉండాలనే వాదం దృఢమవుతోంది.

శరీరంమీద ఎక్కడా గాయాలు చేసి అందువల్ల హత్య ఎలా జరిగిందీకూడా దురూహ్యంగా ఉంది.

చేయడానికి అమెరికా వ్యతిరేకించడం వల్ల పరుషగా ఏర్పడిన తీవ్రసంఘటనలు పునరావృతం కాగలవని హెచ్చరించారు.

అమెరికా ఇజ్రేల్‌కు బాంబులు విక్రయిస్తున్నట్లు అమెరికన్ పత్రికలలో వచ్చిన వార్తలను గురించి ఆయన ప్రస్తావిస్తూ దీనిపై అమెరికాను తీవ్రంగా విమర్శించారు.

భద్రతామండలి ఇజ్రేల్‌ను ఖండిస్తూ తీర్మానం ఆమోదించడంతోటు, ఇజ్రాయిల్ ముందు జరిగే ఆరాంటి దాడులను నివారించడాని, మిగిలి నియమావళి ప్రకారం చర్యలు కొనగలవని ఇజ్రేల్‌ను హెచ్చరించింది.

గోడ ఇరాంటి హెచ్చరికలు కాదూనా కృషికు నెలుపుతుందని వాటి ఫలితం మీరా కనబడ లేదు.

## దినఫలం

నూతన వ్యవహారాలకు : మే 21 గురువారం— ఉదయం 9.7 గం. వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది. 22 శుక్రవారం తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు.

ప్రయాణాలకు : మే 21 గురువారం — ఉదయం గం. 9.7 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది (ఆనందయోగం మంచిది) 22 శుక్రవారంతిథి మంచిది. నక్షత్రం సామాన్యం (చరయోగం మంచిదికాదు)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మదినఫలం : మే 21 ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు క్రమమీద నెరవేరతాయి. కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జాగ్రత్త చేసికోవడం తగదు. ఉద్యోగంలో యితరులు చేసిన పొరబాట్లు వల్ల మీకు యిబ్బంది కలుగుతుంది. అప్పుడప్పుడు స్వల్ప అనారోగ్యం చేస్తుంది. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. విద్యార్థులు కొంచెం శ్రమ మీద కృతార్థులు కావచ్చును.

21.5.1970 గురువారం

శక సం. 1892 వైశాఖమాసం 31

### మేషం

అన్ని వ్యవహారాల్లోను వ్యతిరేక పరిస్థితులు ఏర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. భరణి నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

### వృషభం

భాగస్వామంతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా వుంటాయి. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

### మిథునం

కొన్ని వ్యవహారాల్లో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. అధిక వ్యయం జరుగుతుంది. ఆర్ద్రానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### కర్కాటకం

వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. పుష్యమీ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

### సింహం

సామాన్యమైన పనులకు కూడా ఎంతో కృషి చేయవలసి వస్తుంది. పుణ్య కార్యాలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగి పోవడం తగదు. పుబ్బా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

### కన్య

వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వినోద కాంక్షేపాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులను కలుసుకొంటారు. ఉత్తరానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

### తుల

అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం అభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. కుటుంబ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. విశాఖా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

### వృశ్చికం

శుభదినం మీ కార్యక్రమాల్లో అనుకూలత అభిస్తుంది. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. అనూరాధా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### ధనుస్సు

ఇంత వరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే చికాకులు ఏర్పడతాయి. మీ తాలూకు కష్టనష్టాలు పెరగవచ్చును. అధిక వ్యయం జరుగుతుంది. పూర్వాషాఢా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

### మకరం

వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. శ్రవణ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### కుంభం

అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. బంధువులకు సహాయం చేయగలరు. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

### మీనం

ఇది వరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత అభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

—మహేష్

# గ్రామీణప్రాంతాలకు లింక్ సర్వీసులు

## మోటారువాహనాల అధికారులసమావేశం సూచన: ట్రిబ్యునల్ ఏర్పాటుకు విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

పోర్టుకొండలు, మే 20: రవాణాపన్ను వసూళ్ల విషయమై మోటారు అపరేటర్లు, మోటారు యూనియన్ కాంగ్రెసువారు లారీయజమానులు రీజనల్ ట్రాన్సుపోర్టు అధికారుల సమావేశం వారివారి పత్రాలు సమర్పించారు. పన్నువసూళ్లకు పరిష్కార మార్గాలను సూచిస్తూ అనేక మంది ప్రతినిధులు ప్రసంగించారు.

ఈ రకమైన సమావేశాలు రవాణా పన్ను వసూళ్ల పరిష్కారానికి ఉపయోగిస్తాయని విజయవాడకు చెందిన శ్రీ రామప్రహ్మం పేర్కొన్నారు. ప్రజల అవసరాలను వ్యాపారపన్నులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని సరయిన విధానాలు రూపొందించాలన్నారు.

95 శాతం వ్యాపారం చిన్న అపరేటర్లకు చెందినదన్నారు. వారు ఎక్కువ అదాయాన్ని సమకూరుస్తున్నారు. ప్రస్తుతం గల ఏడు అంచెల (స్లాబుల) పన్నుల విధానాన్ని ప్రస్తావిస్తూ పరిశీలనాలను అంచెలు ఏర్పాటు చేయాలన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో మెయిన్ రూట్లలో కలిపే మినిబస్సుసర్వీసు ఏర్పాటు చేయాలని శ్రీరామప్రహ్మం సూచించారు. గ్రామణప్రాంతాల రవాణా సమస్య పరిష్కారానికి యిది తోడ్పడుతుందన్నారు. ఎక్కువ అదాయంకూడాలభిస్తుందన్నారు. చేసులసత్వర పరిష్కారానికి స్టేట్‌ట్రాన్సుపోర్టు ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. మోటార్ వాహనాల చట్టంలో చేయవలసిన అవసరాలను సూచించారు.

కొత్త రూట్లు యివ్వడానికి ముందు జిల్లాలో సాలుసరి పరిశీలన జరుపాలన్నారు.

అంతర్ రాష్ట

# హైకోర్టులో కేసుల సత్వర పరిష్కారం

## భారతప్రధానన్యాయమూర్తిఅధ్యక్షత గల సంఘంపరిశీలన: చవాన్ వివరణ

న్యూఢిల్లీ, మే 20 : హైకోర్టులలో అపరిష్కృతంగా ఉండిపోయిన కేసుల సమస్యకు పరిష్కార చర్యలు సూచించడానికిగాను భారత ప్రధాన న్యాయమూర్తి నాయకత్వాన ముగ్గురు న్యాయమూర్తులుగల సంఘం ఈ సమస్యను పరిశీలిస్తున్నదని, దేశీయాంగమంత్రి శ్రీ వై.బి. చవాన్ నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల కాలంలో తెలియజేశారు.

శ్రీ ఆర్.డి. కైలాసు ప్రశ్నకు జవాబిస్తూ, కేసుల సత్వర పరిష్కారానికి వ్యాయ వ్యవస్థల్లోను, న్యాయస్థానాల కార్యక్రమ పద్ధతుల్లోనూ అవసరమైన మార్పులను ఈ సంఘమే సూచించవలసి ఉన్నదని, ఆయన చెప్పారు.

సుప్రీంకోర్టు, హైకోర్టులలో గల న్యాయమూర్తుల సంఖ్యను గురించిన ప్రశ్నకు జవాబిస్తూ, 1969లో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 11 నుంచి 12కు పెంచడం జరిగిందని అయితే ఇక్కడ 14 మంది న్యాయమూర్తులు నియామకానికి మంజూరు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. మరో ఇద్దరు న్యాయమూర్తులను నియమించడానికి తప్పక అవకాశం ఉన్నదని, కాని వారి నిప్పుడు నియమించవలసిన అవసరంలేదని, భారతప్రధాన న్యాయమూర్తి అభిప్రాయపడ్డారని ఆయన వివరించారు.

హైకోర్టులలో కేసుల బకాయిలదృష్ట్యా, గడచిన మూడు సంవత్సరాలలోను న్యాయమూర్తుల సంఖ్యను 245 నుంచి 300కు పెంచడం జరిగిందని, శ్రీ చవాన్ తెలిపారు.

మరికొందరు న్యాయమూర్తులను నియమించడానికి వీలవుతుందని, కాని సరైన వ్యక్తులు దొరకడమే కష్టంగా ఉన్నదని, దేశీయాంగ మంత్రి పేర్కొన్నారు. అంతేగాక న్యాయమూర్తుల సంఖ్య పెరిగితే ఫలితాలు తగ్గిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు.

కేసుల సత్వర పరిష్కారానికి న్యాయస్థానాల కార్యక్రమ పద్ధతుల్లో మార్పులు గురించి ప్రస్తావిస్తూ శిక్షాస్మృతిపై న్యాయ సంఘం చేసిన సిఫార్సుల ప్రాతిపదికగా రూపొందించిన బిల్లు పార్లమెంట్ సంయుక్త సంఘం పరిశీలనలో ఉన్నదని, శ్రీ చవాన్ తెలిపారు.

క్రిమినల్ ప్రాసీజర్ కోడ్‌పై కూడా న్యాయ సంఘం ఆరు నివేదికలు సమర్పించిందని, వాటి పరిశీలన ఒక పెద్ద సమస్య అనీ ఆయన అన్నారు. నిర్ణయాలకు వచ్చే ముందు రాష్ట్రప్రభుత్వాలను సంప్రదించవలసి ఉన్నదన్నారు.

హైకోర్టు ధర్మాసనాల ముందు విచారణకు, మధ్యవర్తిత్వం నిజమైన పరిష్కారం కాగలదన్న శ్రీ మెహతా అభిప్రాయంతో దేశీయాంగ మంత్రి ఏకీభవించలేదు. సంచార ధర్మాసనాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఏదీ లేదని ఆయన తెలిపారు.

న్యాయమూర్తులు పనిచేస్తున్న తీరుపై విమర్శ చేసినందుకు శ్రీ జి. అప్పన్‌ను సభాధ్యక్షులు శ్రీ పథక్ మందలించారు. కోర్టులపై నిందలువేయరాదని ఆయన శ్రీ అప్పనుతో అన్నారు. న్యాయమూర్తులపై ఆరోపణలు చేయడం పట్ల దేశీయాంగమంత్రి శ్రీ చవాన్‌కూడా అభ్యంతరం తెలిపారు.

ప్రతిభ ప్రాతిపదికగా న్యాయమూర్తుల నియామకం జరగడానికిగాను, నియామకాల విషయంలో ప్రమాణాలు నిర్ణయించడం జరిగిందా అని శ్రీ ఆర్.టి. పార్థసారథి ప్రశ్నించారు.

శ్రీ చవాను జవాబిస్తూ, హైకోర్టు న్యాయమూర్తులు ప్రతిభనుబట్టే నియమించబడుతున్నారన్నారు. దీనికి గల ప్రమాణాలు స్పష్టంగా ఉన్నవన్నారు. అయినప్పటికీ సరైన వ్యక్తులను సంపాదించడం కష్టంగా ఉన్నదని, అత్యుత్తములైనవారిని ఆకర్షించడం కోసం రిటైర్‌మెంట్ వయస్సు పెంచడం వంటి ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నవని, పార్లమెంటులోని పార్టీల నాయకులతో చర్చించడం కూడా జరిగిందని, శ్రీ చవాన్ వివరించారు.

వివిధ కేంద్రాలలో అధికంగా హైకోర్టు ధర్మాసనాలను ప్రారంభించే అవకాశాలను గురించి ప్రశ్నించగా, దానిని ప్రోత్సహించడం ప్రభుత్వ విధానం కానిది శ్రీ చవాన్ జవాబిచ్చారు.

ఎన్నికల కేసుల ' విచారణకు ప్రత్యేక ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేసి, హైకోర్టులు ఇతర కేసులకు అధిక కాలం వినియోగించే అవకాశం ఎందుకు కల్పించరాదని శ్రీ మెహతా ప్రశ్నించారు.

శ్రీ చవాన్ జవాబిస్తూ, హైకోర్టుల మామూలు కార్యక్రమం దెబ్బతినకుండా ఉండడానికిగాను ఎన్నికల కేసుల విచారణకు "రాత్కాలిక;; న్యాయమూర్తుల నియామకం జరిగిందని, తెలియజేశారు. ఈ విషయంలో అప్పీళ్ల విచారణకు మాత్రమే సుప్రీం కోర్టుకు అధికారం కలదన్నారు. ఎన్నికల కేసుల అప్పీలు హక్కును రద్దుపరచాలన్న శ్రీ గులాం నబీ కోరికను ఆయన త్రోసిపుచ్చారు.

15వ తేదీ ఉదయం మొండిపులంవద్ద బస్సులు ఢీకొట్టుకొన్న ప్రమాద దృశ్యం

# కర్నూలు జిల్లాలో 783 పంచాయతీల ఎన్నికలు: కార్యక్రమం వివరాలు

(స్వకీయ విలేకరి)

కర్నూలు, మే 20: కర్నూలు జిల్లాలోని 783 పంచాయితీలలోని వచ్చే జూన్ 7 నుండి 19 వరకు జరిగే ఎన్నికలలో 781 గ్రామ పంచాయితీల ఎన్నికలు జరుగును. మిగతా 2 గ్రామ పంచాయితీ ఎన్నికలు ఐదు సంవత్సరాల కాలం ముగియనందున ఎన్నికలు జరుగవు.

జూన్ 22న నామినేషన్లు, 23వ పరిశీలన 26న ఉపసంహరణ, తర్వాత క్రింది విధంగా ఆయా సమితి ప్రాంతంలో ఎన్నికలు నిర్వహింపబడును.

జూన్ 7న బనగానపల్లి, ఆలూరు సమితిలో ఎన్నికలు జరుగును. జూన్ 9న కర్నూలు ఆదోని, జూన్ 11న నందికొట్కూరు, పత్తికొండ, జూన్ 13వ నంద్యాల, ఎమ్మిగనూరు జూన్ 15న డోన్ మాత్రమే. జూన్ 17న కోయిలకుంట్ల, కోడుమూరు, జూన్ 19వ ఆళ్లగడ్డ, ఆత్మకూరు.

కర్నూలు జిల్లాలో ఎన్నికలు శాంతియుతంగా జరుపుటకు గాను జిల్లా అధికారులు తీవ్రకృషి చేస్తున్నారు. గ్రామ పంచాయితి ఎన్నికల ప్రచారం అప్పుడే ప్రారంభమైనది. కర్నూలు జిల్లాలో 13 పంచాయితీ సమితులు కలవు.

నంద్యాల, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, పత్తికొండ పంచాయితీ సమితి ఎన్నికలు కొంత తీవ్రంగా జరుగ వచ్చును. మిగతా సమితుల ఎన్నికలు పోటీపున్నప్పటికీ అనుకున్నంత తీవ్రంగా లేవు.

——:o:——

## ఈజిప్టుపై ఇజ్రేలీ దాడులు

### ప్రతిఘటన: రష్యన్ పైలట్ల సంసిద్ధత

లండన్, మే 20: సూయిజ్‌కాలువ వద్ద ఈజిప్షియన్ శ్రేణినిదాటి లోపలికి చొచ్చుకొని వచ్చే ఇజ్రేలీ ఫాంటంజెట్ విమానాలను కూల్చేందుకు శాం3మిసిలీస్థావరాలనురష్యన్లే స్వయంగా నిర్వహిస్తారని తూర్పుఐరోపా దవుత్యవర్గాల ద్వారా నిన్న తెలియా వచ్చింది.

రష్యన్లు ఈ శాం3మిసిలీలను త్వరత్వరగా వెనకొల్పుతున్నారు. ఈ మిసిలీ స్థావరాలలో తామేవుండి ఈజ్రేలీ విమానాలపై కాల్పులు జరుపుతారట.

కొత్తరకం మిగ్ 21 విమానాలకు సంబంధించి భూమిపై రాడార్ స్థావరాలనుకూడా తమ పర్యవేక్షణలోనే రష్యన్లు వెనకొల్పుతారని, ఆరంభంలో ఈజిప్షియన్ పైలట్లకు ఇజ్రేలీ విమానాల నెదుర్కొనడంలో ప్రత్యేక శిక్షణ ఇస్తారని తెలుస్తున్నది.

ఒకవేళ ఈజిప్షియన్ పైలట్లు ఈ పని నిర్వహించలేకపోతే, అప్పుడురష్యన్‌పైలట్లే ఈ స్థావరాలపైకి వచ్చే ఇజ్రేలీ విమానాలలో తలపడతారని తెలుస్తున్నది. తాము వెనకొల్పిన కీలకమైన ఈ స్థావరాలను కాపాడటానికి అవసరమైతే ఈజిప్టుయుద్ధవిమానాల సారథ్యాన్ని జాగురేకుండా వెంటనే చేపట్టడానికి తగిన ఏర్పాటు చేస్తున్నారు.

అయితే రష్యన్ పైలట్లు కేవలం ఈ స్థావరాల ప్రాంతాలలోను ఈజిప్షియను యుద్ధ విమానాల సారథ్యం వహించరు. అవసరమైతే ఇతరత్రాకూడా ఈ పని చేయవచ్చు. ఈజిప్షియన్‌లు దెబ్బతిని మొత్తం రక్షణ వ్యవస్థకు ప్రమాదం ఏర్పడే పరిస్థితులలో రష్యన్‌లు పూర్తి అధిపత్యాన్ని చేపట్టవచ్చు.

సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ నిన్న సోవియట్ రాయబారిని కలుసుకున్నారని వార్తాసంస్థ తెలిపింది. ఈ ఐదు రోజులలో ఇది రెండవ సమావేశం.

——:o:——

## వెనుకబడిన వర్గాల సమైక్యత

### శిరిశిల్ల సభలో ప్రబోధం

శిరిశిల్ల (కరీంనగర్‌జిల్లా) మే 20: శాసన మండలి సభ్యుడు శ్రీ ఐ.లింగయ్య, అభివృద్ధి చెందిన కులాలవారు, వెనకబడిన వర్గాలవారు తమబాధ్యతలను గుర్తించనప్పుడు అవి అల్లర్లకు, అరాచకానికి దారితీయగలదని హెచ్చరించారు.

కరీంనగర్ జిల్లా వెనక బడిన తరగతుల కార్యకర్తల సమావేశంలో గతరాత్రి ఆయన ప్రసంగిస్తూ ఈ హెచ్చరికచేశారు. వెనకబడిన వర్గాల జిల్లా స్థాయి, మండల స్థాయి సభలు జరపడానికి అడహాక్ కమిటీలను ఈ సమావేశంలో నిర్ణయించారు.

రాష్ట్ర వెనకబడిన తరగతుల సంఘంలో సభ్యులుగా వున్న శ్రీ లింగయ్య ఈ కమిటీలకు ఛైర్మన్లను, దానిపల్లి, మోరంపల్లి, బురుగుపల్లి, భావించదారని అంటూ వెనకబడిన వర్గాల సమైక్యతలో, ఆత్మ గౌరవంలో పదిందాని వివరించి వివరించి చేశారు. తరతరాలుగా పెద్ద భూస్వాములు బడుగువారుల బోడిపిలుపు అయి వస్తున్నారు, దానికి స్వస్తి చెప్పించడానికి దీక్ష పూనాలని కోరారు.

మంత్రి శ్రీ పొందాలక్ష్మణబాబూజీ ప్రసంగిస్తూ వెనకబడినతరగతులవైపైక్యతలో సమాజంలో తమ సమాన హక్కులను సాధించుకోవలని విజ్ఞప్తి చేశారు,

# ఆకాశవాణి

శుక్రవారం, మే 22

**హైదరాబాద్—ఎ**

(405.4 మీటర్లు)

ఉ:—6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 గాంధి మార్గము 7.40 స్వర వల్లరి 7.45 స్తుతిమాల 7.55 సూక్తిముక్తావళి 8.30 కె. శేషూబాయి.

మ:—12.20 పిండి పాటలు 12.30 కార్మికులకార్యక్రమము 1.00 తరుణీమండలి 1.40 చిత్రగీతి.

సా:—5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయ దారులకు 6.30 గ్రామస్థుల కేడియోగోష్ఠి 7.15 కుటుంబ నియంత్రణ 7.30 చిత్రగీతి 7.45 యువసారితి 8.15 కె. శేషూబాయి 8.45 లలితసంగీతం 9.15 సమైక్య భారతి 9.30 విజయవాడ వరె 10.35 జనగణమన.

**హైదరాబాద్—బి**

కడప (333.3 మీటర్లు)

విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా:5.55 నుండి రా: 10.35 వరకు

(217.4 మీటర్లు)

ఉ:—6.30 వందేమాతరం 6.45 సుగమ సంగీత 7.00 సితార్.

మ:—2.00 శాస్త్రీయ సంగీత 2.20 నిలయ విద్వాంసులు 2.30 సితార్.

రా:8.30సుగమసంగీతం 9.00 చిత్రపట్టి 10.00 సితార్ 10.30 జనగణమన.

**విజయవాడ**

(357.1 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని6.45 సూక్తిముక్తావళి 6.50 పాంపనులు 7.16 గాంధి మార్గము 7.40 వయొలిన్ 8.30 హైదరాబాద్ వరె.

మ:—11.45 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణి మండలి 1.40 పసిడి పంటలు 2.01వయొలిన్.

సా: 5.30 శిష్టప్రభాకరకృష్ణమూర్తి శాస్త్రి 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పద్యపఠనం 6.25 వ్యవసాయదారులకు 6.30 చిత్రతరంగిణి 7.15 పంటసీమలు 7.45 రసమంజరి 8.15 వాద్య బృందం 9.15 సమైక్య భారతి 9.30 వీణ 10.35 జనగణమన.

**మద్రాసు—ఎ**

(416.7 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.45 నాదస్వరం 7.30 గాంధి అంజలి 8.00 రాగం, తానం, పల్లవి 8.45 నేయర్ విరుప్పం 9.15 మెల్లిసై 9.30 నాదస్వరం 10.00 ఆర్. నాగలక్ష్మీకృష్ణన్ 10.30 మధురగీతం

మ:—12.00 ఎస్. నటరాజఅయ్యర్ 12.00 ఆర్. నాగలక్ష్మీకృష్ణన్ 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి.

సా:—5.30 కార్మికుల కార్యక్రమము 8.15 వయొలిన్ 9.15 టి. కె. రంగాచారి 10.30 గాత్రం 11.00 జనగణమన.

## సైన్యం ఆధిపత్యంలో కమ్యూనిస్టు చైనా

### మాస్కో రెడియో విమర్శ

హాంగ్‌కాంగ్, మే 20 : పెకింగ్ తన ఆర్థిక, సాంస్కృతిక రంగాలన్నిటా మొత్తం దేశాన్ని సైన్యం ఆదీనంలో ఉంచిందని సోవియట్ యూనియన్ నిన్న ఆరోపించింది.

తత్ఫలితంగా చైనీస్ కార్మికులు, రైతులు, కార్యాలయాలలో పనిచేసే సిబ్బంది, విద్యార్థులు అంతా పెద్ద పెద్ద సైనిక బారాకులలోకి తరలింపబడ్డారని, విజ్ఞానాన్ని సంస్కృతిని పొందే అవకాశాలు వారికి లేకుండా చేశారని మాస్కో రేడియో పేర్కొన్నది.

"గత నాలుగు సంవత్సరాలలో చైనాలో ఒక్క సాహిత్య గ్రంథమైనా ప్రచురింపబడలేదు. ఒక్క కళాత్మక చలన చిత్రమైనా తయారుకాలేదు. గ్రంథాలయాలు, పురావస్తు ప్రదర్శన కేంద్రాలన్ని మూసివేయబడ్డాయి. అయితే మావో సూక్తులు, ఆయన రచనలకు సంబంధించిన 3000 కోట్ల ప్రతులు మాత్రం ముద్రింపబడ్డాయి" అని ప్రావ్దా మొదటి సంపాదకీయంలో పేర్కొన్న అంశాలను మాస్కో రేడియో ఉదహరించింది.

## భివాండి అల్లరులకు గురైన పద్మసాలీలు

### తెలంగాణాపట్టణాలకు వలస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 20: మహారాష్ట్రలోని భివాండిలో యిటీవల జరిగిన దవుర్జన్యకాండ వల్ల అక్కడి అనేకమంది తెలంగాణావారు యిబ్బందికి గురయినారని తెలంగాణా చేనేత పనివారి సమాన్య తెలువరించిన నివేదిక పనున రించి తెలుస్తున్నది.

పని కోసం భివాండికి వలస వెళ్ళిన వారు 55 వేల వరకు ఉంటారని సమాన్య ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వెంకటేశం పేర్కొన్నారు. వారిలో ఎక్కువ మంది అక్కడ ఒంటరిగా ఉంటూ వచ్చారు. వారి కుటుంబాలు మాత్రం వరంగల్లు, కరీంనగరం, సిరిసిల్లలో ఉంటున్నారు.

కొట్లాటల అనంతరం నూరు మంది సిరిసిల్లకు తిరిగి వచ్చారు. వారికి పద్మసాలి భవనంలో తాత్కాలిక వసతి సమకూర్చారు. ఉచితంగా భోజన సదుపాయం సమకూర్చారు. అదే విధంగా కరీంనగర్‌లో 22 మంది ఉంటున్నారు. వరంగల్లుకు వచ్చిన వారిసంఖ్య లెక్క చేయవలసిఉంది.

ఆర్థిక చిక్కులవల్ల అక్కడ కొంతమంది దిగబడిపోయినట్లు సమాన్యవారు పేర్కొన్నారు.

కొట్లాటలకు గురయి యిక్కడకు వచ్చిన వారికి తోడ్పడవలసిందిగా తెలంగాణా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. వారికి తోడ్పడడం మహారాష్ట్రప్రభుత్వ కర్తవ్యమేగాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కర్తవ్యం కూడాదని పేర్కొన్నారు.

ఇబ్బందులకు గురయినవారికి తోడ్పడడం కోసం సమాన్య వారు నిధిని త్వరలో పోగు చేయదలుస్తున్నారు.

——:o:——

## శ్రీ నీలం సంజీవరెడ్డి జన్మదినోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రత్యేకప్రతినిధి)

తిరుపతి, మే 20: కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు శ్రీ నీలంసంజీవరెడ్డి నిన్న తమజన్మదినోత్సవాన్ని యిక్కడ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో జరుపుకున్నారు. ఈ సందర్భంలో వారు ప్రాతఃకాలాన్నే స్వామివారిని దర్శనం చేసుకున్నారు. పండితులు వేదమంత్రపఠనములో వారిని ఆశీర్వదించారు.

తిరుపతి పట్టణ కాంగ్రెసు, చిత్తూరు జిల్లా కాంగ్రెసు నాయకులు పలువురు, శ్రీ నీలం సంజీవరెడ్డికి పూలమాలలు సమర్పించారు.

శ్రీ సంజీవరెడ్డికి శుభాకాంక్షలు తెల్పిన వారిలో కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వెంకటేశంటి పంచనుబ్బయ్య, డా: టి. వి. ఎస్. జనపతి రావు మొదలగువారు వున్నారు.

## మంత్రిశ్రీ అంకినీడుప్రసాద్

హైదరాబాదు, మే 20 : వాణిజ్య శాఖా మంత్రి శ్రీ అంకినీడు ప్రసాదరావు 22 వ తేదీన గుంటూరునుంచి గిద్దలూరు వెడతారు. 23వ పొద్దు, రామతీర్థం, కోయిలకుంట్ల, కర్నూలు సందర్శించి రాత్రికి హైదరాబాదు చేరతారు.


ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ అభివృద్ధి విషయమై మే నెల 20 & 21 తేదీలలో సెమినార్ ఏర్పాటు చేసినందులకై

అనంతపూరు జిల్లా కలెక్టరు

వారికి మేము

హృదయపూర్వక అభినందనలు అందజేస్తున్నాము.

బ్రిమ్‌కో పాస్టిక్ మెషినరీ కార్పొరేషన్

మద్రాస్ * బొంబాయి * హైదరాబాదు

ఆధునిక ప్లాస్టిక్ ప్రాసెసింగ్ యంత్ర పరికరములు ఉత్పత్తి చేయుచున్నది.

FOOD CORPORATION OF INDIA

టెండరు నోటీసు నెం. E. 25 (20) / 70 Contr

కృష్ణా కెనాల్ సందున్న మరియు చుట్టుప్రక్కల ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి గల స్టోరేజి గిడ్డంగుల వద్ద లోడింగు, అన్‌లోడింగ్ మరియు రవాణా పనులు తేది 20—6—1970 నుండి రెండు సంవత్సరముల కాలంవరకు చేయుటకై కంట్రాక్టర్లను నియమించుటకు రీజనల్ మేనేజర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారు, సీల్డు టెండర్లు దాఖలుచేయ గోరుచున్నారు.

టెండర్లు నిర్ణీత ఫారములో దాఖలు చేయవలెను. [వీటిని యితరులకు మార్చరాదు] ఒక సెట్టు ఫారముల ఖరీదు రు. 15/— [పదునైదు రూపాయలు మాత్రం] రు. ఒ. ద్వారా చెల్లించి [తిరుగు జమరాదు] పొందవలెను. టెండర్లు ది రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, 10—2—2 ఏ. సి. గార్డ్స్, హైదరాబాద్—4 వారికి తేది 4—6—1970 సా. 5 గంటల లోగా చేరునట్లు పంపవలెను.

టెండర్లతో ఎర్నెస్టు మనీ క్రింద రు 1500 పంపవలెను. ఈ డబ్బును డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో, యే షెడ్యూల్డు బ్యాంకునుండి గాని, ది రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారికి చెల్లించబడునట్లు, తీసి పంపవలెను. ఎర్నెస్టు మనీకుండాను మరియు షరతులతోను పంపబడిన టెండర్లు గుర్తింపబడక పోవచ్చును. విజయము పొందిన టెండరరు రు 5000 సెక్యూరిటీగా చెల్లించవలెను. ఈ డబ్బు చెల్లించే విషయములో టెండరు అంగీకరింపబడినట్లు తెలిసిన ఒక వారంలోగా సెక్యూరిటీ మొత్తములో మొదట 50% చెల్లించి, మిగిలిన 50% తన కంట్రాక్టు క్రింద ఆమోదింపబడి చెల్లింపవలసిన బిల్లుల మొత్తములో నుండి 5% వంతున తగ్గించుకొంటూ పై మొత్తమును పూర్తి చేయవచ్చును.

టెండరర్లు తమమేలుకొరకై, యీ టెండరుకు సంబంధించిన డిపోకువచ్చి, అచ్చటి లోడింగు మరియు అన్‌లోడింగ్ వగైరా పనులన్నింటిని గమనించి తెలిసికొనగోరడమైనది.

టెండరు ఫారములు తేది 22—5—1970 మరియు 3—6—1970 తేదీల మధ్య అమ్మకమునకు, రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారి వద్ద మరియు: డిస్ట్రిక్టు మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, విజయవాడ వారివద్ద లభించగలవు.

తేది 3—6—1970 తరువాత టెండరు ఫారములకై దాఖలగు దరఖాస్తులు పరిగణింపబడవు. టెండర్లు, టెండరు ఫారములను పాడ్యమైనంత ముందుగా తీసికొని, కంట్రాక్టు షరతులు మరియు నిబంధనలను చక్కగా తెలిసికొనగోరడమైనది.

ప్రవేశపెట్టనున్నాం

అందమైన ఓరియంట్

డెస్క్ ఫ్యాన్



- పూర్తిగా తయారుకాను చేయబడింది. బరువూ తేలికైనది, రూపం అద్భుతమైనది.
- అద్భుతమైన ఉత్పత్తి పద్ధతుల మూలంగా పనిచెయ్యటంలో ఎటువంటి లోపాలూ వుండవని హామీ, మెరుగైన నాణ్యత.
- టర్నింగు, గోడమీద తొంతంగు దేనికుపనికరకం. ఎటువంటి స్టాండ్ పొజిషన్‌లేదా టిల్టెడ్ పొజిషన్‌లో పెట్టుకున్నా ఆపరేషన్ పరిపూర్ణంగా వుంటుంది.
- ఏవైపు అయినాసరే పనిచేసేందుకు అనువైన రోటరీ స్విచ్.
- చిప్పటకు సమకూర్చుటకు అనుకూలమైనది. అనుకూలమైనవైరు అమరికలు కలది.
- మీకు నచ్చిన రంగుల్లో లభ్యమవుతుంది.

అందంలోనూ నాణ్యతలోనూ సాటిలేనిది

రెండు సంవత్సరాలపాటు గ్యారంటీ

ఓరియంట్ సంకా

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్., కలకత్తా-54.

డిస్ట్రిబ్యూటర్లు :— మెసూరు & గోవా

హిందుస్థాన్ సిర్కులర్ కెంపేగౌడ రోడ్ బెంగళూరు- 9, ఫోన్ : 70272.

ఆంధ్రప్రదేశ్‌లో బ్రాంచీలు . తెలంగాణా ఏరియా 3— 339, సుల్తాన్ బజార్,

పాత ఆంధ్ర ఏరియా : రంగోపాల్ స్ట్రీట్, విజయవాడ.


# బెంగాల్ పోలీసులచే సక్రమంగా బాధ్యతలనిర్వహణ

## ప్రభుత్వంక్యాపిటల్ రాజ్యసభలో చవాన్ వివరణ

న్యూఢిల్లీ, మే 20: పశ్చిమబెంగాల్‌లో పోలీసులు పూర్తిగా తమ లక్ష్యాలను నెరవేరుస్తూ రాజకీయమైన పలుకుబడులకు గురికాకుండా చూడడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు. ఈ విషయంలో సభ్యుల సహకారాన్ని వోర్మినితాను కోరుతున్నానని ఆయన అన్నారు.

ఆ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి మెరుగు పడిందని సభ్యుడు పేర్కొన్న హత్యోన్మాదం కొంత తగ్గిందని శ్రీచవాను డాక్టర్ భాయ్‌సహేబ్‌కు చెప్పారు. అయితే అదే సమయంలో తీవ్రవాదుల కార్యకలాపాలు పెరిగినట్టు కనపడు తున్నదన్నారు.

అంతకుముందు శ్రీ కల్యాణరాయ్ ప్రశ్నకు శ్రీ చవన్ బదులు చెబుతూ, డిహిందారి సంఘటనలపై లెవిన్యూబోర్డు జూజీ సభ్యుడు శ్రీ ఎస్. కె. రాయ్‌చౌదరి ద్వారా దర్యాప్తు జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని చెప్పారు. (ఈ సంఘటనలో మార్క్సిస్ట్ పార్టీ అధ్యక్షుడు ఒక గుంపు ఆయుధాలు దాడి జరిపి కొందరిని హత్య చేసినట్టు ఆరోపించబడింది.)

మార్క్సిస్టులతో కుమ్మక్కయిన అక్కడి సర్కిల్ ఇన్‌స్పెక్టరును ఎందుకు సస్పెండ్ చేయడ కాని, బదలాయించడ కాని జరగలేదని న్యాయ విచారణ ఎందుకు జరిపించలేదని శ్రీ కల్యాణ్‌రాయ్ శ్రీమతి పూరాలి ముఖర్జీలు ప్రశ్నించారు.

శ్రీ చవన్ సమాధానమిస్తూ, మార్క్సిస్టులతో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుమ్మక్కయినాడన్న ఆరోపణపై సీనియర్ అధికారి అయిన మాజీ లెవిన్యూబోర్డు సభ్యుడు దర్యాప్తు జరుపగలడని చెప్పారు. ఆ ఆరోపణ బుజువు అయితేతప్పకుండా, అది నిజమా కాదో తాను చెప్పలేనని చవాన్ అన్నారు. ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టరు బదిలీ విషయం పరిశీలన సంబంధమైనదని, దానిపరిశీలించగలననిఆయనఅన్నారు

——:o:——

## పరిశ్రమలపరిధుల కమిషన్ బిల్లు

### డా. రాజబహదూర్ గౌ. ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 20: పరిశ్రమల సంబంధాల కమిషన్ బిల్లును ఎ. ఐ. టి. యు. సి., హెచ్. ఎం. ఎస్. సమర్థించాయన్న వార్తను ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి డా. రాజబహదూర్‌గౌర్ ఖండించారు.

యాజమాన్యం వారి ప్రతినిధి బిల్లును బలపరచారని, యజమానులతో సంబంధం గల ఐ. ఎన్. టి. యు. సి. వాయకులు కొంతమంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు. బిల్లులో నిబంధనలు ట్రేడ్‌యూనియన్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నాయని చాలమంది విమర్శిస్తున్నారన్నారు.

బిల్లును శాసన సభలో ప్రవేశ పెట్టినప్పుడు తాము బహిరంగంగా ప్రతిఘటించామని, బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా కేంద్రాన్ని కోరడం జరిగిందని డా. రాజబహదూర్‌గౌర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమ్మెలపై ఆంక్షలు విధించడం తాను అంగీకరించామన్నారు. చాల సిఫారసులకు ఎ. ఐ. టి. యు. సి., హెచ్.ఎం.ఎస్.లు అంగీకారం తెలుపలేదన్నారు.

కార్మిక వ్యవహారాలు ఉమ్మడి అంశం రాష్ట్రపతి ఆమోద ముద్ర యివ్వవలసిందిగా సలహా యివ్వడానికి ముందు కేంద్రం బిల్లును పరిశీలించే బాధ్యతను స్వీకరించిందన్నారు.

## కర్నూలులో బీడీ కార్మికుల సమ్మె

కర్నూలు, మే2 :కనీసవేతనాలు, బోనస వేతనాల పెంపు వెంటనే నెరవేర్చాలని కోరుతూ కర్నూలులోని 25 బీడీ ఫ్యాక్టరీలలోని 6 వేల మంది బీడీ కార్మికులు మే 17 నుంచి నిరవధికంగా సమ్మె చెస్తున్నారు.

## సత్యవోలు లక్ష్మీనారాయణరావు మృతి

కాకినాడ, మే 20: న్యాయవాది, కాంగ్రెస్ వాది శ్రీ సత్యవోలు లక్ష్మీనారాయణరావు (74) శనివారం రాత్రి మరణించారు. ఆయనకు యిద్దరుకుమారులు, యిద్దరు కుమార్తెలు ఉన్నారు. (స్వ. వి.)

## కేసరిపల్లివద్ద కారు ప్రమాదం

### 5 గురికి తీవ్ర గాయాలు

విజయవాడ, మే 20: ఇక్కడికి సుమారు 20 పైళ్ళ దూరంలో నున్న కేసరిపల్లివద్ద చిన్నకారుకు ప్రమాదం జరిగి అందులోవున్న డ్రయివరుతో సహా 5 గురికి తీవ్ర గాయాలు తగిలాయి.

గుంటూరుకు చెందిన వీరందరు యీ మధ్యాహ్నం నూజివీడునుండి కారులో వస్తుండగా సుమారు 2 గంటలప్పుడు కేసరపల్లి వద్ద ఒక వ్యాను ఢీకొన్న ఫలితంగా యీ ప్రమాదం జరిగింది. వారందరిని ఒక లారీలో తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

ముగ్గురికి మరి తీవ్రమయిన గాయాలు తగిలాయి. ఒకతనికి ఎడమ కంటిలో గ్రుడ్డు బయటికి వచ్చింది. మరొకనికి కుడి చేతికి నాలుగైదు చోట్ల బొమికలు దెబ్బతిన్నాయి. అందరూ స్పృహలోనే వున్నారు.

——:o:——

## వాడపాలెం జంట హత్యలు

### 11 మంది అరెస్టు

అంబాజీపేట, మే 20 : తూర్పుగోదావరి జిల్లా, కొత్తపేట తాలూకా వాడపాలెంలో 11, 12 తేదీలలో జరిగిన జంటహత్యల వివిధ ఉదంతం పూర్తి వివరాలను పోలీసువారు సేకరించారు. ఈ సందర్భంగా 11 మందిని అరెస్టు చేశారు.

సమాచారం తెలిసిన వెంటనే కొత్తపేట పోలీసు స్టేషనువారు వాడపాలెం వెళ్ళారు. రాజోలు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎమ్. ఎ. సింగ్, అమలాపురం డి. ఎస్. పి. శ్రీ ఎస్. వాసుదేవరెడ్డి, ప్రత్యక్ష, ప్రత్యేక పర్యవేక్షణలో దర్యాప్తుచేసి, 11 మందిని అరెస్టు చేశారు.

1. అజ్జరపు దొంతమ్మ (అర్జునుభార్య) 2. ఎ. వీరన్

ఉచితము
సరుకు ఉండేంత వరకు

ప్రతి 450 గ్రాముల డబ్బాలో రెండు క్రొత్త రకమైన వన సంతర్పుడ బహుమతులు ఇవ్వబడుతున్నాయి. కొనుగోలుదారులు గట్టి పట్టుపై ఈ పథకం పొడిగించ బడింది.

కోకోమాల్టీన

మరుగు, బలవర్ధకమైన ఆహారము

కోకో మాల్టీన్ లేబొరెటరీస్

ప్రొప్రైటర్స్: ఓడీయన్ స్ట్రైనేడ్ ఇమ్యునిటీస్
48, హుసారోడ్, న్యూ ఢిల్లీ-5.


# మా రెకెట్ ధరలు

## హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, మే 20:
శ్రీ కె. జయప్రకాశరావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.

| | |
|---|---|
| తెల్ల జొన్నలు | 86—88 |
| చప్పీ జొన్నలు | 58—60 |
| పచ్చ జొన్నలు | 60—64 |
| పసుపు | 360—365 |
| కందులు | 120—122 |
| ఎర్రకందులు | 110—115 |
| పెసలు | 110—115 |
| మినుములు | 100—115 |
| శనగలు | 108—110 |
| ఉలవలు | 45—46 |
| తెల్లనువ్వు | 38—55 |
| నల్లనువ్వు | 58—60 |
| తయిదలు | 44—48 |
| మొక్కజొన్నలు | 65—66 |
| పిచ్చి | 460—520 |
| వింతపండు | 150—210 |
| యెల్లిగడ్డ | 135—165 |
| ఉల్లిగడ్డ | 20—25 |
| గోధుమలు | 100—115 |
| కుసుమలు | 150—154 |
| నువ్వులు | 260—300 |
| ఇతి పలుకు —పెద్దది | 250—260 |
| ఆముదాలు | 130—133 |
| పెద్ద కందిపప్పు | 160—165 |
| చిన్న కందిపప్పు | 145—150 |
| మినప పప్పు | 148—152 |
| పెసర పప్పు | 150—155 |
| సెనగపప్పు | 118—120 |
| సిరిశనగపప్పు | 118—122 |
| ధనియాలు | 165—215 |
| ఇలాతికాయ | 135—150 |

వెండి ధరలు:
సముద్రాల రామచంద్రయ్య
1. వెండిధర 1 కిలో 505—00
2. వెండిధర 10 గ్రాములు 5—20

## బొంబాయిమార్కెట్

బొంబాయి, మే 20: నిన్న బొంబాయి మార్కెట్‌లో క్లోజింగ్ వేళకు ధరలు ఈవిధంగా వున్నాయి.

వెండి

| | |
|---|---|
| రెడి | 522—00 |

బంగారము

| | |
|---|---|
| స్టాండర్డ్ బంగారము | — |
| రెడి | 186—00 |
| సవరన్ | 162—00 |

వత్తి

| | |
|---|---|
| బెంగాల్‌దేశి | 351—372 |
| దొల్లేర | 442—541 |
| జారిల్లా | 520—541 |
| విజయాబోచ్ | 605—632 |

నూనె గింజలు

వాయిదా వ్యాపారం

| | |
|---|---|
| ఆముదాలు — జూన్ | 135—00 |
| ఎక్కువ | 135—37 |
| తక్కువ | 133—50 |
| అవిసెలు : జులై | |
| ఎక్కువ—తక్కువ | 179.75—178.50 |

వేరుసెనగ

| | |
|---|---|
| బోల్డ—రెడి | 117—00 |
| నిజాం | 119—00 |
| కోరమాండల్ | 122—00 |
| క్వాలిటి | రెడి |
| నూనె | రెడి |

అవిసె

| | |
|---|---|
| చిన్న | 87—00 |
| పెద్దవి | 90—50 |
| నూనె | 39—25 |

ఆముదాలు

| | |
|---|---|
| ముద్దాను రెడి | 68—00 |
| బోల్డ రెడి | 67—00 |

ఆముదం

| | |
|---|---|
| మొదటిపట్టు | |
| కపుర్వియల్ | |

మిరియాలు

| | |
|---|---|
| నల్లమిరియాలు రెడ | 303—00 |
| మే | 603—00 |
| జూలై | |

నూళ్లు

| | |
|---|---|
| నేవుల్‌కోస్ | |
| మొదటి 100— | 19—43 |
| 120— | 16—80 |
| 150— | 15—02 |
| సెంచరి కోస్ | |
| మొదటి 100— | 19—29 |
| 120— | 16—81 |
| 150— | 14—88 |

పంచదార ధరలు

| | |
|---|---|
| పి. | 186—00 |
| డి. | 185—00 |

కిరాణా

| | |
|---|---|
| మెంథాల్ | 145—00 |
| పాదరసం | 9100—00 |
| కర్పూరం | 31—00 |
| లవంగాలు | 1620—00 |
| కొబ్బరినూనె | 72—50 |

# ఇండోచైనాలో యుద్ధవిస్తరణకు దారితీసే చైనా విధానాలు

## సోవియెట్ యూనియన్ తీవ్ర విమర్శ

మాస్కో, మే 20:
ఇండో-చైనాలో యుద్ధవిస్తరణకు దారితీసే పెకింగ్ విధానాలను సోవియెట్ యూనియన్ మొన్న తీవ్రంగా విమర్శించింది

కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావదా సుదీర్ఘ సంపాదకీయం వ్రాస్తూ, సామ్రాజ్యవాదుల దురాక్రమణకు వ్యతిరేకంగా సోవియట్ యూనియన్‌తోపాటు తీవ్రమైన చర్య తీసుకొనడానికి తనకు ఇష్టం లేదన్న విషయం పెకింగ్ తన చర్యలద్వారా సామ్రాజ్యవాదులకు నిరూపించిందని తెలిపింది.

ఈ పరిస్థితివల్ల సామ్రాజ్యవాదులు తమ ప్రజావ్యతిరేక విధానాలను, పథకాలను కొనసాగించడానికి వారికి నిస్సందేహంగా ప్రోత్సాహం లభించిందని, ఇండోచైనాలో తాజా సంఘటనలు దీనిని ఋజువు చేస్తున్నవని ఆయన అన్నారు.

"మాటలలో అత్యంత విప్లవ భావాలను వ్యక్తం చేయడం, చేతలలో శ్రామిక ప్రజల శ్రేయస్సుకు విరుద్ధంగా వ్యవహరించడం, ఇదే అంతర్జాతీయ సంబంధాలలో మావో విధానమని ఆ పత్రిక పేర్కొన్నది. పొషిల్టు శిబిరంలోని దేశాలకు వ్యతిరేకంగా విద్రోహ చర్యలను పెకింగ్ కూడా సాగిస్తున్నదని ఆ పత్రిక విమర్శించింది.

లెనిన్ శతజయంతి సందర్భంగా చైనా చేసిన విమర్శలకు సమాధానంగా ప్రావదా ఈ సంపాదకీయం వ్రాస్తూ, సోవియట్ వ్యతిరేక ప్రచారంలో పెకింగ్ సామ్రాజ్యవాదులతో చేతులు కలిపిందని విమర్శించింది.

పెకింగ్‌లోని సామ్రాజ్యవాద ప్రచార కార్యకర్తలు స్వకపోలకల్పితమైన రష్యా దురాక్రమణ, సోవియట్ ఆర్థిక వ్యవస్థలో సంక్షోభాన్ని గురించి పదే పదే ప్రచారాలు చేస్తూ వ్రాశాయి.

అమెరికా సామ్రాజ్యవాదంతో సమానంగా రష్యాను పోలుస్తూ వచ్చారు అని ఈ పత్రిక వివరించింది.

పెకింగ్ విధానాలవల్ల అదుమానమే కంబోడియాలో రష్యా అవలంబిస్తున్న ప్రస్తుత విధానానికి ప్రధానకారణమని దవత్యవర్గాలలో కల అభిప్రాయాన్ని ఈ సంపాదకీయం ధృవపరుస్తున్నది. సంయుక్తంగా చర్య తీసుకొనడానికి పెకింగ్ వ్యతిరేకిస్తూ, రష్యాను ప్రత్యక్షంగా ప్రపంచ సంగ్రామంలోకి త్రోయాలని పాంచిస్తున్నదని క్రెమ్లిన్ భయపడుతున్నది.

## పోప్‌వాల్ విమర్శ

వాటికన్‌సిటీ, మే 19 : ఇండోచైనాలో అగ్రరాజ్యాల సైనిక వాగ్దానాల పెరుగుదల పట్ల పోప్‌పాల్ నిన్న తీవ్ర విమర్శచేస్తూ, ఈ సంఘర్షణకు గురిఅవుతున్న ప్రజల విషయమై చాలా తేలికగా చూస్తున్నట్టు కనపడుతున్నదన్నారు.

సంప్రతింపులద్వారా పరిష్కార సాధనకు అవకాశంకలవారు, బాధ్యతకలవారంతా త్యాగాలు చేయాలని, ఆయన విజ్ఞప్తి చేస్తూ, సైనిక జోక్యానికి వాగ్దానాలు పెరగడంవల్ల పరిస్థితి మరింత విషమించి, తీవ్రపరిణామాలు ఏర్పడగలవని హెచ్చరించారు.

అతి నాణ్యమైనవి ఐనా పరిసమైనవి!

మోడీస్

అపోలో టెరిన్ సూటింగ్

ఇంకా అనేకరకములైన టెరిన్ సూటింగులు

ట్రిలోబా

ఎనపై — ఇరపై టెరిన్ షర్టింగ్

ట్రిప్లాన్

అల్పకం షర్టింగులు

ఉత్పత్తిదార్లు,

డెక్రోటెక్స్

తయారుచేయువారు

మోడీ రేయాన్ & సిల్క్ మిల్సు
మోడీనగర్ (యు.పి)

ఏజెంట్లు : మెస్సర్స్ బి.ఎస్. ఫాబ్రిక్స్ ఏజన్సీస్, కైలాస్‌మార్కెట్, సికింద్రాబాద్. గ్రామ్స్ 'Silk Agent' ఫోన్: 74235
షోరూము : మోడీ ఫ్యాబ్రిక్స్ రిటైల్ షోరూమ్, బషీర్‌బాగ్, లేడీ హైదరీ క్లబ్ ఎదుట, హైదరాబాద్.
గ్రామ్స్ Modi Fabrics ఫోన్ : 36665 (ఆఫీసు) 73509 (ఇల్లు)
డీలర్లు : మెస్సర్స్: హెచ్.ఎం. హుస్సేన్, జేమ్సు టవర్‌పిడి, సికింద్రాబాద్, * మోహన్ టెక్స్‌టైల్స్ టుబాకోజార్ సికింద్రాబాద్* ఏషియన్ ట్రేడర్స్, టుబాకో బజార్, సికింద్రాబాద్*అక్కీ సిల్క్ స్టోర్స్, టుబాకో బజార్, సికింద్రాబాద్ * సబ్బరా సిల్క్ స్టోర్స్, పత్తేర్‌ఘట్టి, హైదరాబాద్ * ఆర్. నాసిక్‌రామ్, పత్తేర్‌ఘట్టి, హైదరాబాద్ * రాయల్ సిల్క్‌హౌస్, పత్తేర్‌ఘట్టి, హైదరాబాద్*రత్తన్‌లాల్ రాజకుమార్, పటేల్ మార్కెట్, హైదరాబాద్ * బి. బాలముకుంద్, కైలాస్‌మార్కెట్, సికింద్రాబాద్.



క్రాంప్‌టన్ ఇంజనీరింగ్ కంపెనీ నివేదన

Kassels బ్రాండ్

తక్కువ ఖర్చుతో
మంచి చల్లని హాయిని కల్గించే గాలి

అత్యధికంగా గాలిని విసరడానికి బ్లేడులు ప్రత్యేకంగా పంపులతో అమర్చబడినవి! మోటారులు తక్కువగా విద్యుచ్ఛక్తిని వినియోగిస్తాయి. తయారీ అతి నాజూకుగా తెల్లని తెలుపుకి బంగారపు అంచులు అందంగా వుంటాయి. దశాబ్దాల తరబడి మన్నడానికి అనువుగా డిజైను కావింపబడ్డాయి.

సంవత్సరం పొడుగునా చల్లదనానికి

Kassels ఫ్యాన్స్



తయారుచేయువారు:
మ్యాక్‌వెల్ ఎలక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్
పూనా 14.
దక్షిణ ఇండియాలో అమ్మకము చేయువారు:
ది క్రాంప్‌టన్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్
51 సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు 1.
బ్రాంచీలు: బెంగళూరు - కోయంబత్తూరు - ఎర్నాకులము - మదురై - కరీంనగర్ - విజయవాడ.

అతి వంకర - మానవంకర మార్చుటం కష్టం అన్నావకదూ! నువ్వు చేసుకొనేది పెళ్ళికాదు- ఆత్మహత్య అన్నావకదూ! అది అక్షరాల విజమైంది - అన్నయ్యా! నేను దూరమైన తర్వాత అయినా - అయినా తన జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని ఆశిస్తూ....

కమల

ఇప్పటికే చితికిపోయిన మన సంసారం - నా వల్ల యింకా చితికి పోకూడదు. అందు వల్లనే నేను అసమర్థుడుగానే జీవితం గడిపించాలనుకుంటున్నాను నాలాంటి కొడుకు ఇంట్లో డబ్బు సంపాదించలేక - కుటుంబము పట్ల బరువుగా వుండడం యిష్టంలేక ఆత్మహత్య చేసుకుంటున్నాను. ఈ నా పత్రం చూసిన తర్వాతనయినా నీలో మార్పువస్తే సంతోషిస్తాను....

శంకర్

ప్రతివారూ చూసి తీరవలసిన మేటి చిత్రం!

మంచితనం సంస్కారం కలబోసిన యువతీ యువకుల పసిడి మనసులు!

ఉషాశ్రీ ప్రొడక్షన్స్ పసిడి మనసులు

అసాధ్యాన్ని సాధ్యంచేయడంలోనే జీవిత ఆనందం ఇమిడి వుందని నిరూపించిన యువతి గాథ!

నిర్మాత-పి.చిన్నపరెడ్డి M.Sc. దర్శకత్వం-పి.సుబ్బయ్యకృష్ణ నవయుగ విడుదల

SUVARNA


Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226